www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 121 సోమవారం, సెప్టెంబర్ 14, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400




పండుగ సంధర్బంగా నేడు
మా కార్యాలయానికి సెలవు.
కావున రేపు
( మంగళవారం )
పత్రిక వేలువడదు.
తిరిగి పునర్దర్శనం బుధవారం
- ఎడిటర్ -

## ఐక్యంగా ఉంటేనే మీకు

# కోటా.. వాటా..

- సీఎంలంతా గల్లాపెట్టె రోశయ్యకే.. ఇచ్చారు.. గాంధీజీ మీ వాడే: రేవంత్
- ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన
- సీఎం మాటల్లోనే కఠినత్వం..
- చేతల్లోనూ ఉంటే ఎంతో మంది జైలుకెళ్లేవారు: టీజీ వెంకటేశ్





**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** ఆర్యవైశ్యులంతా సమైక్యంగా ఉండాలని, పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కోవ డానికి సిద్ధం కావాలని సీఎం రేవంత్ అన్నారు. సమయస్ఫూర్తితో రాజకీయాల్లో కోటా, వాటా దక్కించుకోవాలని సూచించారు. అందరూ ఒక్కతాటిపై నడిస్తే వారిని గౌరవించనివారు ఉండరని పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, 'ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలు ఉంటారు. కానీ, వారు తమ పేదరికాన్ని కడుపులో దాచుకొని.. సమాజంలో గౌరవం, ఆత్మాభిమానంతో బతుకుతారు. సౌమ్యంగా ఉంటారు' అని అన్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలు ఏదైనా ఆస్తిని తనఖా పెట్టనిదే రుణం ఇవ్వవని, కానీ.. ఊరిలో ఉన్న ఏ పేదవాడు వచ్చినా తినడానికి అవసరమైన వస్తువులను ఆర్యవైశ్యులు ఉదారంగా ఇస్తారని తెలిపారు. మిగతా2లో...


2లో

## కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

- బ్రిక్స్ సభ్యదేశాలకు ప్రధాని మోడీ హెచ్చరిక
- నిబంధనలను పాటించడం కాదు.. మనమే రూపొందించాలని సూచన
- స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్ ఏర్పాటుకు ప్రతిపాదన

## చైనా మరో ఘనత

- అంతరిక్ష మౌలిక వసతుల్లో రెండో స్థానం
- టాప్-10లో భారత్‌కు చోటు


2లో

## పల్నాడు జిల్లాలో విషాదం .. పిడుగుపాటుకు నలుగురు మృతి


2లో

## పదవి అలంకారమే..ప్రజల కోసం

# పనిచేస్తా...

- బర్తరఫ్ చేసినందుకు కాదు.. అకారణంగా తొలగించినందుకే బాధ
- కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం..తూర్పులో మళ్ళీ నేనే గెలుస్తా
- ఎమ్మెల్సీ బస్వరాజ్ పై తీవ్ర వ్యాఖ్యలు
- కొండా మురళికి చైర్మెన్ పదవి వచ్చే అవకాశం : మాజీ మంత్రి కొండా సురేఖ
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం
- 24 డివిజన్‌లలో కార్పొరేటర్లను గెలిపించుకుంటాం : కొండా మురళి



**వరంగల్, సెప్టెంబర్ 13:** మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసినందుకు బాధ లేదని, అకారణంగా తొలగించినందుకే బాధగా ఉందని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ బస్టాండ్ సమీపంలోని ఎంకే నాయుడు హోటల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కొండా సురేఖతో పాటు ఆమె భర్త మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ నవీన్ ఎప్పుడూ మిగతా2లో...

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


2లో



## మెగా డీఎస్సీలో భారీ స్కామ్..

- కూటమి సర్కారుపై వైఎస్ జగన్ మళ్లీ ఫైర్

**అమరావతి, సెప్టెంబర్ 13:** టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కామ్ జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా..? అని ముఖ్యమంత్రి చంద్రబాబును మిగతా2లో...

## ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

- వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ



**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఆదివారం సనత్‌నగర్ టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీస్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొం దించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, మౌలిక వసతుల ను పరిశీలించారు. వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. రాష్ట్రంలో ఆధునిక వైద్యసేవల విస్తరణకు మిగతా2లో...

## పండుగ రోజే విచారణకు పిలుపు!

- కేటీఆర్ పీఏ, పీఆర్వోకు పోలీసుల నోటీసులు
- రేవంత్ సర్కార్ కక్షపూరిత ధోరణికి ఇదే నిదర్శనం


2లో

## 2029 కల్లా ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ అమలు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:** వచ్చే లోక్‌సభ (2029) ఎన్నికల లోపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ (ఉమ్మడి పౌరస్మృతి)ని అమలుజేయబోతున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. బీజేపీ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లో యూసీసీని ప్రవేశపెడుతామని తెలిపారు. ఆదివారం మిగతా2లో...

# ఐక్యంగా ఉంటేనే మీకు కోటా.. వాటా..

(మొదటి పేజీ తరువాయి)

ఏ గ్రామమైనా, బస్తీ అయినా ప్రశాంతంగా ఉందన్నా, పేదవాడి ఆకలి తీరుతుందన్నా.. ఎలాంటి తనఖా లేకుండా ఆర్యవైశ్యులు అప్పులు ఇవ్వడం వల్లేనన్నారు. "పేదవాడి ఆకలి తీర్చడాన్ని మీరు బాధ్యతగా భావిస్తారు. పేదలతో మీకు ప్రత్యేక అనుబంధం ఉంటుంది. ఊరిలో అందరూ మీ వద్దకు వచ్చి సాధక బాధకాలు చెబుతారు. మీ సలహా కూడా అడుగుతారు. వ్యాపారంలో ఎన్ని ఒడిదొడుకులు, ఆటుపోట్లు ఎదురైనా ఎలా అధిగమించాలో ఆర్యవైశ్యులకు తెలుసు. నేనెప్పుడూ మీ శ్రేయోభిలాషినే" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు గల్లాపెట్టె పెత్తనం వారికే ఇచ్చారని చెప్పారు. తమ సొమ్ము కంటే జాగ్రత్తగా, పొదుపుగా వ్యవహరించడంతోపాటు.. ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టి అద్భుతంగా పదవులు నిర్వర్తించారని తెలిపారు. **ధనిక రాష్ట్రంలో రోశయ్య పాత్ర..** 2014 జూన్ 2న రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించిందంటే.. 16 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రోశయ్య ఆర్థిక మంత్రిగా ఉండడమూ ఒక కారణమని సీఎం రేవంత్ అన్నారు. సీఎంలు మారినా.. ఆర్థిక మంత్రిగా రోశయ్యను కొనసాగించడం చూస్తేనే ఆర్థిక వ్యవహారాల్లో ఆర్యవైశ్యులు ఎంత నిక్కచ్చిగా ఉంటారో తెలుస్తోందన్నారు. రోశయ్యను మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా చేసి కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని తెలిపారు. "2007లో నేను మొదటిసారి శాసనమండలికి వెళ్లినప్పుడు కొన్ని విషయాలపై దూకుడుగా మాట్లాడితే.. సభ ముగిసిన అనంతరం రోశయ్య పిలిపించుకొని ఆవేశం తగ్గించుకొని.. అనుభవం తోడు చేసుకొని మాట్లాడితే రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక రాజకీయాలు ఎలా చేయాలో అలవరుచుకుంటే.. తిరుగులేని నాయకుడిగా ఎదుగుతావు అని నన్ను మొదట గుర్తించింది రోశయ్యే' అని రేవంత్‌రెడ్డి చెప్పారు. రోశయ్యతో అసెంబ్లీలో సంవాదం నడిచేదని, ఆయన విమర్శలు చురకలా ఉండేవని, ఎవరినీ దూషించేవారు కాదని అన్నారు. రాష్ట్రం విడిపోయినా.. ఆయన మర్యాదను, గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో నగరం నడిబొడ్డున స్థలం కేటాయించి విగ్రహం పెట్టామని తెలిపారు. అయితే ఏపీకి చెందిన రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఎలా పెడతారంటూ చాలా మంది విమర్శలు చేశారని అన్నారు. కానీ, "ఓ సమావేశంలో రోశయ్య మాట్లాడుతూ తాను ఆ గ్రామం నుంచి, ప్రాంతం (ఏపీ) నుంచి అన్నీ అమ్ముకొని బల్కంపేటకు వచ్చి నాలుగు దశాబ్దాలు అయిందని చెప్పారు. తాను హైదరాబాదీనే అని, మంచైనా, చెడైనా ఇక్కడేనని అన్నారు" అని సీఎం రేవంత్ వివరించారు. **ప్రపంచస్థాయి నాయకుడు మీ వాడే..** సాధారణంగా జిల్లా, ప్రాంతం, రాష్ట్ర, దేశ నాయకులను చూస్తామని, కానీ.. ప్రపంచ స్థాయి నాయకుడు ఒకే ఒక్కడు మహాత్మా గాంధీ అని సీఎం రేవంత్ అన్నారు. భారతదేశం నుంచి ప్రపంచ స్థాయి నాయకుడు ఎవరనే చర్చ వస్తే.. అది ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అని చెప్పాల్సిందేనన్నారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అని, జాతీయ అధ్యక్షుడిగానూ ఆయన బాధ్యతలు నిర్వర్తించారని చెప్పారు. ఇక ఏఐసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన సీతారాం కేసరి, ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షుడిగా రోశయ్య, కేంద్ర హోంమంత్రిగా సేవలందించిన నంధ్యాలకు చెందిన పెండెకంటి వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్యులేనని గుర్తు చేశారు. లాలా లజపతిరాయ్, సీతారాం కేసరి, పొట్టి శ్రీరాములు వంటి గొప్ప వ్యక్తులు ఆర్యవైశ్య సమాజం నుంచి ఉన్నారని గుర్తు చేశారు.

దేశ స్వాతంత్ర్యం, సమగ్రత కోసం మహాత్మాగాంధీ ప్రాణాలిస్తే.. ఏపీ సాధనకు పొట్టి శ్రీరాములు అమరులయ్యారని కొనియాడారు. ఆర్భాటం, ప్రచారాలకు దూరంగా ఉండడం వల్ల ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు రాలేదన్నారు. ఆర్యవైశ్యుల పట్ల తమ ప్రభుత్వానికి విశ్వాసం, నమ్మకం ఉందని చెప్పారు. 'మీరు ఐక్యంగా ఉంటే మాకందరికీ కూడా మీకు ఇవ్వాల్సిన తప్పని పరిస్థితి వస్తుంది' అని సీఎం అన్నారు.

# కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చొద్దు

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 13:** కీలక ఖనిజాలను ఆయుధాలుగా మారిస్తే అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతాయని ప్రధాని నరేంద్ర మోడీ బ్రిక్స్ సభ్యదేశాలను హెచ్చరించారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనప్పటికీ వాటిని తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ఆదివారం ప్రసంగిస్తూ 'సాంకేతిక తను, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చడం మన పురోగతికి ఆటంకం కలిగిస్తుంది. అందుకే సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో మేము అందరినీ కలుపుకొని వెళతాం' అని చెప్పారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు నిరంతరం పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ అవి సాధారణ ప్రజల జీవితాలపై ప్రతికూ ల, విస్తృత ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. **సంక్షోభాలు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కావడం లేదు** మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరాలకు అంతరాయాలు...ఇలా ఏ సంక్షోభం ఎదురైనా అది ఒకే ప్రాంతానికి పరిమితం కావడం లేదని ప్రధాని అన్నారు. 'అందువల్లనే కష్టాలను తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చాము. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సిద్ధమవడం, తక్షణ చర్యలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. అంటు వ్యాధుల నివారణ కోసం బ్రిక్స్‌లో ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటుపై అంగీకారం కుదిరింది. హెచ్చరికల డేటాకు సంబంధించిన మార్గదర్శకాలను సిద్ధం చేశాము. బ్రిక్స్ సహకార వ్యవస్థ మన సరఫరాలను మరింత విశ్వసనీయంగా మారుస్తుంది' అని ఆయన వివరించారు. ప్రపంచ సంక్షోభాల నివారణ కోసం నిర్ణయాలు తీసుకోవడంతో గ్లోబల్ సౌత్ దేశాలు వెనుకబడుతున్నాయని చెప్పారు. ఈ దేశాలు నిబంధనలను పాటించేవిగా ఉండకూడదని, వాటిని రూపొందించేవిగా ఎదగాలని ఆకాంక్షించారు. అభివృద్ధి కోసం కృషి చేసే సమయంలో పర్యావరణానికి హాని కలిగించవద్దని మోడీ సూచించారు. **మానవాభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యత అవసరం** మానవాభివృద్ధి, పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరముందని ప్రధాని నొక్కిచెప్పా రు. సుస్థిరతకు ఇదే పునాది అని,ఆ దిశగా భారత్ అనేక కార్యక్రమాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వకోసం బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించామన్నారు. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిం చి ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత,స్థితిస్థాపకత అనే నాలుగంశాలపై తమ ప్రయత్నాలను కేంద్రీకరించామని, సభ్యదేశాల సహకారం, మద్దతుతో ఉమ్మడి దృక్పథాన్ని అందరికీ ప్రయోజనకరమైన సహకారంగా మార్చగలగడం తనకు సంతోషాన్ని కలిగించిందని మోడీ చెప్పారు. **సహకారంలో అందరినీ భాగస్వాములను చేయాలి** ఆవిష్కరణల విభాగంలో బ్రిక్స్ ఇంక్యుబేటర్ వ్యవస్థ సభ్యదేశాల స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానిస్తుందని మోడీ తెలిపారు. వినూత్నమైన, విస్తరించదగిన పరిష్కారాలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నొవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.

# పదవి అలంకారమే..ప్రజల కోసం పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

స్థానికంగా ఉండాలనేవాడని, ఇప్పుడు అతని కోరిక తీరిందని, ప్రజల మధ్య ఉండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. మేం నమ్మిన వైఎస్ కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశామన్నారు. కొందరు వార్డు మెంబర్ పదవికి కూడా రాజీనామా చేయడం లేదన్నారు. ఎప్పుడూ అధికార పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష పార్టీలో చేరేవారమన్నారు. గతంలో కొందరు గుంట నక్కలు మాకు టికెట్ దక్కకుండా చేశాయన్నారు. కాంగ్రెస్ లో టికెట్ రాకపోతే కేసీఆర్ పిలిచి మంత్రిని ఓడించడానికి వరంగల్ తూర్పులో పోటీ చేయాలని చెప్పారన్నారు. అందుకే పరకాల నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేసి యాభై వేల పైచిలుకు మెజారిటీతో గెలిచానని గుర్తుచేశారు. వరంగల్ తూర్పులో మేం గెలిచినందుకే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్నారు. కొండా మురళీ ఉన్నారనే ధైర్యంతో ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఆయన తమ్ముడు, కొడుకు భూకబ్జాలు చేశారని, షాపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కార్పొరేటర్ గా గెలవలేనోడు నా రాజీనామా కోరుతున్నాడని ఎద్దేవా చేశారు. 32 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎంపీపీ నుంచి మంత్రి వరకు ఎన్నో రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొని ఎదిగానన్నారు. బరిలో నిలిచిన ప్రతి చోట మురళీ వెనుక ఉండి నడిపించారన్నారు. ఇప్పుడు అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని, ఏ సమయంలో ఏ పార్టీలో ఉంటారో తెలియడం లేదన్నారు. కొండా దంపతులు కాంగ్రెస్ ను వీడి వేరే పార్టీల్లో చేరుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయని వాటిని నమ్మొద్దని పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. మళ్లీ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానన్నారు. డీలిమిటేషన్ జరిగితే తప్ప ఆమెనే పోటీ చేస్తానన్నారు. రాహుల్ లక్ష్యం బీసీలను అభివృద్ధి చేయాలనేనని తెలిపారు. కొండా మురళీకి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి వచ్చే అవకాశం ఉందని సురేఖ సూచనప్రాయంగా తెలిపారు. పరకాల నియోజక వర్గంలోని తండాల్లో రూ. 7.50 కోట్లతో రోడ్ల నిర్మాణానికి జీఓ తెచ్చానన్నారు. **రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం..: కొండా మురళీ** రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్సీ, సురేఖ భర్త కొండా మురళీ తెలిపారు. పదవులు వస్తాయి, పోతాయని, కానీ, మాట మీద నిలబడాలన్నారు. 24 డివిజన్ లలో కార్పొరేటర్లను గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు రాజీనామా చేస్తున్నావని స్వామి గౌడ్ అడిగారని, నచ్చకపోవడం వల్లే అని చెప్పి రాజీనామా చేశానన్నారు. నా మాట, సురేఖ మాట ఒక్కటే ఉంటుందని, నా బిడ్డ మాట మాత్రం వేరన్నారు. ఎక్కడన్నా కొండా మురళీ భూ కబ్జాలు చేశాడని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. కార్యకర్తలే మా బలం, మా ఊపిరి అన్నారు. **కొండా సురేఖకు మంత్రి పదవి ఇవ్వాలి : వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు** కొండా సురేఖకు మళ్లీ మంత్రి పదవి ఇవ్వాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బీసీ మహిళా నేతను బర్తరఫ్ చేయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మీసాల ప్రకాష్, నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్లు చింతాకుల అనిల్, కేడెల పద్మ, దామోదర్ యాదవ్, భోగి సువర్ణ ప్రవీణ్, బస్వరాజ్ కుమార్, బత్తిని వసుంధర, నాగపురి కల్పన, వీరగోని రాజ్ కుమార్, ముజీబ్, అక్తర్ పాల్గొన్నారు.

# పండుగ రోజే విచారణకు పిలుపు!



**హైదరాబాద్,సెప్టెంబర్ 13:** రేవంత్ సర్కార్ క క్షపూరిత ధోరణి పరాకాష్టకు చేరింది. సోమవారం వినాయక చవితి రోజున పోలీస్ విచారణకు హాజరుకావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోకు సైఫాబాద్ పోలీ సులు నోటీసులు ఇవ్వడమే అందు కు నిదర్శనం. ఈ నెల 7న అసెంబ్లీ మూడో గేట్ వద్ద జరిగిన ఘటనలపై కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై కేసు నమోదైంది.వారు హైకోర్టును ఆశ్రయించడంతో మ ధ్యంతర బెయిల్ మంజూరు చేసి వి చారణకు సహకరించాలని సూచించింది. పనిదినాలను కాదని పండుగరోజే విచారణకు పిలువడం అనుమానాలకు తావిస్తున్నది. సోమవారం ఉదయం 10 గంటల కు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్ విచారణకు హాజరుకానున్నారు. రేవంత్ అధికా రం చేపట్టినప్పటి నుంచి ఇదే విపరీత ధోరణి అవలంబిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చైనా మరో ఘనత

**బీజింగ్ సెప్టెంబర్ 13:** అంతరిక్ష రంగంలో వేగంగా దూసుకెళ్తున్న చైనా మరో కీలక ఘనత సాధించింది. ప్రపంచ అంతరిక్ష మౌలిక వసతుల నిర్మాణంలో రెండో స్థానంలో నిలిచింది. తాజా అంతర్జాతీయ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అమెరికా అగ్రస్థానంలో ఉండగా, జపాన్, రష్యా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, భారత్, ఇటలీ, నెదర్లాండ్స్ తదుపరి స్థానాల్లో నిలిచాయి. భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థతో అంతరిక్ష మౌలిక వసతులు మరింతగా మమేకం కానుండటంతో.. రాబోయే దశాబ్దంలో ఈ రంగం ప్రపంచ భౌగోళిక-రాజకీయ, సాంకేతిక పోటీకి ప్రధాన వేదికగా మారనుందని నివేదిక పేర్కొంది.బీజింగ్‌లో జరిగిన 2026 చైనా అంతర్జాతీయ సేవల వాణిజ్య ప్రదర్శన సందర్భంగా 2026 గ్లోబల్ స్పేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెస్‌మెంట్ః నివేదికను విడుదల చేశారు. అంతరిక్షంలోని వివిధ ప్రాంతాల మధ్య అనుసం ధానానికి అవసరమైన మౌలిక వసతుల ఆధారంగా ప్రపంచంలోని 48 ఆర్థిక వ్యవస్థలను ఈ నివేదిక అంచనా వేసింది. అంతరిక్ష మౌలిక వసతుల అంచనాలో హార్డ్‌వేర్‌తోపాటు సాఫ్ట్‌వేర్ అంశాలనూ పరిగణనలోకి తీసుకున్నారు. జీవన సహాయక వ్యవస్థలు, ప్రయోగ-రవాణా వ్యవస్థలు, సమాచార వ్యవస్థలు, ఇంధన వనరులు, చట్టాలు, నిబంధనల వివాదాల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక అంశాలను పరిశీలించారు.

# పల్నాడు జిల్లాలో విషాదం .. పిడుగుపాటుకు నలుగురు మృతి

**అమరావతి: సెప్టెంబర్ 13:** ఏపీలోని పల్నాడు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై నలుగురు మృతి చెందారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీనికితోటు ఈదురుగాలులు, పిడుగుల పడుతున్నాయి.నరసరావుపేట నియోజకవర్గంలో పిడుగుపాటుతో నాగమ్మ, వెంకాయమ్మ, వెంకటయ్య, చిన్న కోటేశ్వరావు అనే నలుగురు మృతి చెందారు. ఈ ఘటనలో మూడు ఆటోలు,కొబ్బరి, మామిడి చెట్లు దెబ్బతిన్నాయి .

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**అమరావతి, సెప్టెంబర్ 13:**వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. దేశ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి.. నదులు, వృక్షాలు, పర్వతాలు, జీవరాశులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. తొలి పూజలందుకునే వినాయకుడి అర్చనలో ఉపయోగించే పత్రి, పుష్పాలు వృక్ష సంపదతో, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటుతాయని అన్నారు.**పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు..** వినాయకచవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని సూచించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# మెగా డీఎస్సీలో భారీ స్కామ్..

(మొదటి పేజీ తరువాయి)

జగన్ నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులు వచ్చాయి. ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు.విమర్శలు వెల్లువెత్తిన తర్వాత ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే.. డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-1-A కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-11-B లో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా..? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా..? అని ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ దవాఖానల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. వైద్యరంగంలో బ్రాండ్‌గా విస్తరించేందుకు టిమ్స్, కొత్తగా ఉస్మానియా దవాఖానలు నిర్మిస్తున్నామని, మెడికల్ కాలేజీలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రోబోటిక్ సర్జరీ పితామహుడు డా.సుధీర్ శ్రీవాత్సవ సేవలను ఉపయోగించు కుంటున్నామని తెలిపారు. 'రాష్ట్రంలోని ఎంఎన్‌జే, టిమ్స్‌లు, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలతోపాటు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని జీజీహెచ్‌లలో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు.

# 2029 కల్లా ఎన్డీయే రాష్ట్రాల్లో యూసీసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ రద్దు, క్రిమినల్ న్యాయ వ్యవస్థలో మార్పులు, జాతీయ భద్రత సహా పలు అంశాలను ప్రస్తావించారు. కేంద్రంలోని మోదీ సర్కార్ ఉగ్రవాదం పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తున్నట్టు చెప్పారు.మణిపూర్‌లో ఎన్ఆర్‌సీపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ముస్లిం మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశామని అన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో యూసీసీని ప్రవేశపెట్టామని, 2029 లోక్‌సభ ఎన్నికల లోగా బీజేపీ నేతృత్వంలోని 21 రాష్ట్రాలు యూసీసీని స్వీకరిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. భారతీయ న్యాయ సంహిత ద్వారా ప్రభుత్వం ఈ వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. జాతీయ భద్రతపై మాట్లాడుతూ, 370 రద్దు రక్తపాతం లేకుండా జరిగిందన్నారు. మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ ఒకే విధమైన వ్యక్తిగత చట్టాలను వర్తింపజేయటమే 'యూసీసీ'.

# రాష్ట్ర ప్రజలకు సిఎం రేవంత్ వినాయక చవితి శుభాకాంక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు.

# రెండో అంతస్తు నుంచి జారిపడి వ్యక్తి మృతి

## పండుగ కోసం మామిడి ఆకులు తెచ్చేందుకు వెళ్లి ప్రమాదం

**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
పండుగ సందర్భంగా మామిడి ఆకులు తెచ్చేందుకు రెండో అంతస్తుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన ఘటన ఓల్డ్ బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపురం, సాయిబాబా కాలనీకి చెందిన పాలెం రాజేష్ రెడ్డి (31) కుటుంబంతో కలిసి గత ఏడేళ్లుగా నివాసం ఉంటున్నాడు.
ఈ క్రమంలో ఆదివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో రాజేష్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి (57) పండుగ కోసం మామిడి ఆకులు తెచ్చేందుకు ఇంటి రెండో అంతస్తుకు వెళ్లాడు. అక్కడి నుంచి ప్రమాదవశాత్తు జారిపడి కింద పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన అదే కాలనీకి చెందిన అంజమ్మ వెంటనే ఇంటికి వెళ్లి రాజేష్ రెడ్డికి సమాచారం అందించింది. దీంతో రాజేష్ రెడ్డి తన భార్య విజయలక్ష్మితో కలిసి కిందకు వెళ్లి చూడగా శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా గాయపడి పడి ఉన్నాడు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు 100 ద్వారా సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న 108 సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం పోలీసుల సహకారంతో మృతదేహాన్ని తదుపరి వైద్య, చట్టపరమైన ప్రక్రియల నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతిపై ఎలాంటి అనుమానం లేదని, రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారిపడటం వల్లే తన తండ్రి మృతి చెందాడని ఫిర్యాదుదారు పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై కేసు నంబర్ 541/2026, బీఎన్ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సైబర్ క్రైమ్ బాధితులకు రూ.139.68 కోట్ల రీఫండ్

**ఈ ఏడాది ఇప్పటివరకు 24,189 మంది బాధితులకు ఊరట**

**హైదరాబాద్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
సైబర్ నేరాల బాధితులకు ఆర్థిక ఉపశమనం కల్పించడంలో తెలంగాణ పోలీసులు కీలక ఫలితాలు సాధించారు. 2026లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 24,189 మంది సైబర్ క్రైమ్ బాధితులకు రూ.139.68 కోట్లను తిరిగి అందించారు.
ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (ం+జూదీ), తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ుూూూ), బ్యాంకులు, డిజిటల్ పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల సమన్వయంతో 3,896 మంది బాధితులకు రూ.42.28 కోట్లను రీఫండ్ చేయడానికి చర్యలు చేపట్టారు.
లోక్ అదాలత్‌లో కీలక ఫలితాలు
- బాధితులు: 3,896 మంది
- రీఫండ్ మొత్తం: రూ.42.28 కోట్లు

అత్యుత్తమ పనితీరు కనబరిచిన యూనిట్లు
సైబరాబాద్:942 మంది బాధితులకు రూ.14.19 కోట్లు
ం+జూదీ: 41 మంది బాధితులకు రూ.10.55 కోట్లు
మల్కాజిగిరి: 1,024 మంది బాధితులకు రూ.5.27 కోట్లు
హైదరాబాద్: 530 మంది బాధితులకు రూ.5.02 కోట్లు
సూర్యాపేట: 34 మంది బాధితులకు రూ.0.76 కోట్లువీ=వీ ద్వారా రూ.27.23 కోట్ల రీఫండ్లోక్ అదాలత్‌తో పాటు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీనూ) మే 2026లో ప్రారంభించిన లిమనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (వీ=వీ)లిను ం+జూదీ సైబర్ నేరాల బాధితులకు నగదు పునరుద్ధరణ కోసం వినియోగిస్తోంది. తెలంగాణలో జూన్ 2026 నుంచి వీ=వీ అమల్లోకి వచ్చింది. ఈ విధానం ద్వారా కోర్టు ప్రక్రియ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, నిబంధనలకు అనుగుణంగా బాధితులకు నిధులను రీఫండ్ చేసే అవకాశం కలుగుతోంది. సెప్టెంబర్ 12, 2026 నాటికి వీ=వీ ద్వారా 9,355 మంది బాధితులకు రూ.27.23 కోట్లను రీఫండ్ చేశారు. లోక్ అదాలత్, వీ=వీ విధానాల ద్వారా ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 24,189 మంది బాధితులకు మొత్తం రూ.139.68 కోట్లను తిరిగి అందించారు. ఇప్పటివరకు రూ.514.93 కోట్ల రీఫండ్తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు 73,204 మంది సైబర్ క్రైమ్ బాధితులకు రూ.514.93 కోట్లను రీఫండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సైబర్ నేరాల బాధితులకు ఆర్థిక ఉపశమనం, న్యాయం అందించడంలో తెలంగాణ ముందంజలో కొనసాగుతోందని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై బాధితుల ఫిర్యాదులకు తక్షణ స్పందన, బ్యాంకులతో సమర్థవంతమైన సమన్వయం, న్యాయపరమైన సహకారం, అన్ని పోలీస్ యూనిట్ల ద్వారా లోక్ అదాలత్, వీ=వీ విధానాలను సమర్థవంతంగా వినియోగించడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అధికారులు తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు సూచనలుఅపరిచిత వ్యక్తులకు ూూలు, ూ×చీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ వివరాలు వెల్లడించవద్దని పోలీసులు సూచించారు. కస్టమర్ కేర్ నంబర్లను అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే ధృవీకరించుకోవాలని తెలిపారు.ూమీూ, ఈ-మెయిల్, వాట్సాప్ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు ుఱుఱ.ఎవఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅలో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. మోసం జరిగిన వెంటనే, ముఖ్యంగా 'గోల్డెన్ అవర్'లో ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన మొత్తాన్ని ఫ్రీజ్ చేసి తిరిగి పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు.

# మట్టి గణేశులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలి

**అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్**



**అడ్డగుట్ట : సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణేశ విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం అడ్డగుట్టలోని మాజీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారఈ సందర్భంగా లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రంగులు, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి గణేశ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించాలని కోరారు. మట్టి గణేశ విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, దేవయ్య, రామప్ప, అబ్బమ్మ, భాస్కర్, రాజు, వెంకటేశ్, పరుశురాం, యాదగిరి, సుధాకర్, కిరణ్, రాము, శంకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో బస్తీవాసులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

**292 మందిపై కేసులు నమోదు**

**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ ట్రాఫిక్ ఏసీపీ అడ్మిన్ జి. నరేందర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 292 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు. వారిలో 240 మంది ద్విచక్ర వాహనదారులు, 12 మంది ఆటో డ్రైవర్లు, 40 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు. హెవీ వాహనదారులపై ఎలాంటి కేసులు నమోదు కాలేదు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బీఏసీ) ఆధారంగా పరిశీలించగా.. 248 మంది 36 నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 30 మంది 201 నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్ మధ్య, 14 మంది 301 నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య మద్యం సేవించినట్లు తేలింది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారందరినీ చట్టపరమైన చర్యల్లో భాగంగా కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి



డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలుమద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు81 డ్రంక్ డ్రైవింగ్ కేసులకు పరిష్కారంసెప్టెంబర్ 7 నుంచి 12, 2026 వరకు గత వారం కాలంలో 681 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 18 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష, 7 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ, మరో 656 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపకుండా వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించేలా డ్రైవింగ్ చేయవద్దని పోలీసులు సూచించారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు--

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



**కూకట్‌పల్లి: సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ప్రకృతితో మమేకమైన వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. భావితరాలకు మనం అందించాల్సింది పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ప్రకృతి మాత్రమేనని, దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని మాధవరం కృష్ణారావు సూచించారు.
కనిపించే పోలీసింగ్.. ప్రజల్లో భద్రతా విశ్వాసం

# మనం చేసిన మంచి పనులే చిరస్థాయిగా నిలుస్తాయి

**మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**





**సనత్ నగర్: సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్**
ఎన్ని ఆస్తులు, అంతస్తులు సంపాదించినా మనం చేసిన మంచి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సనత్‌నగర్‌లోని బీకే గూడలో ఉన్న సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ సిటిజన్స్‌కు నిర్వహించిన క్యారమ్స్, చెస్, జనరల్ నాలెడ్జ్ పోటీల్లో విజేతలకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. వయసును సైతం లెక్కచేయకుండా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సనత్‌నగర్ సీనియర్ సిటిజన్స్ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. క్రీడా పోటీల్లో సైతం సీనియర్ సిటిజన్స్ ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతూ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. సీనియర్ సిటిజన్స్‌లో మరింత ఉత్సాహాన్ని పెంపొందించేలా పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహించాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అలాగే కౌన్సిల్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్‌కు ఉపయోగపడే విధంగా వివిధ పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి గడపాల్సిన వయసులోనూ సమాజానికి ఏదో చేయాలనే తపనతో పేదలకు అన్నదానం, వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్స్‌తో కలిసి గడపడం తనకు ఎంతో సంతృప్తి, సంతోషాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వారు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి తమకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పలువురు సీనియర్ సిటిజన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు పార్థసారథి, మానిక్ రావ్ పాటిల్, జేఎస్టీ సాయి, అనంతరెడ్డి, సహదేవ్ గౌడ్, మల్లారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రాజేష్, గులాబ్ సింగ్, భోగి బాలరాజ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నేపథ్యంలో సరూర్ నగర్ లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**



రాబోయే గణేష్ ఉత్సవాల నేపథ్యంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు అదనపు బలగాలు ఈ మార్చ్‌లో పాల్గొన్నాయి. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారనే సందేశాన్ని అందించారు. గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు.

# శిరీష హత్య కేసులో ప్రైమ్ కేర్ ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యమే ఘటనకు కారణమని ఆరోపణ**
**తెలంగాణ రక్షణ సేన నాయకుల డిమాండ్**

**హైదరాబాద్ : సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
ఆదివాసీ యువతి ఊకె శిరీష హత్య ఘటనలో ఆమె పనిచేసిన తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో శిరీష హత్య ఘటనపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. శిరీష హత్యకు ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ఆమె కుటుంబ సభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కుటుంబ సభ్యుల డిమాండ్ మేరకు ఆస్పత్రి యాజమాన్యంపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శిరీష మృతికి సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని, ప్రైమ్ కేర్ ఆస్పత్రిని సీజ్ చేయాలని



డిమాండ్ చేశారు. తమ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇటీవల ములకలపల్లి మండలం చౌటిగూడెంలో శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. శిరీష మరణంపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు ప్రారంభం కాలేదని ఇస్మాయిల్ ఆరోపించారు. ఆదివాసీ యువతి హత్య ఘటనపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, ఆదివాసీ విభాగం నాయకుడు లోకిని రాజు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నవీన్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోల శ్రీనివాస్, పార్టీ నాయకురాలు భవాని తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రక్షణ సేనలోకి నాగోబా ఆలయ ప్రధాన పూజారి

**పలువురు సర్పంచులు, ముఖ్య నాయకులతో కలిసి పార్టీలో చేరిక**

**అక్టోబర్‌లో ఇంద్రవెల్లిలో భారీ బహిరంగ సభ**

**హైదరాబాద్: సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
కేస్లాపూర్‌లోని ప్రసిద్ధ నాగోబా దేవాలయ ప్రధాన పూజారి మేస్రం ఆనందరావు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో పలువురు సర్పంచులు, ముఖ్య నాయకులతో కలిసి పార్టీలో చేరగా, పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మేస్రం ఆనందరావుతో పాటు గిన్నెర గ్రామ సర్పంచ్ మేస్రం భీమ్‌రావు, ముత్తనూరు సర్పంచ్ రిట్టె విఠల్, ఆసోద గ్రామ సర్పంచ్ నగేశ్, మన్నూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కాట్లె మనోహర్, సీనియర్ నాయకులు మేస్రం దయాకర్, తొడసం సాగర్, మేస్రం జంగురావు, కోట్నక్ లక్ష్మణ్, సాయిగౌడ్, కోట్నక్ కృష్ణ తదితరులు పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, పార్టీ సీనియర్ నాయకులు లోకిని రాజు తదితరులు పాల్గొన్నారు.





అక్టోబర్‌లో ఇంద్రవెల్లిలో భారీ సభ
అక్టోబర్‌లో ఇంద్రవెల్లి కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభకు వచ్చిన స్పందనతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపేలా ఈ నెల 20న కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో మరో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కోస్గి సభ అనంతరం ఇంద్రవెల్లి సభ తేదీని ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీలు, ముఖ్యంగా గోండులు, బంజారాలను పెద్ద సంఖ్యలో పార్టీలోకి ఆకర్షించేలా వ్యూహాలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## భక్తితో వినాయకుడిని ఆరాధిద్దాం ,బాధ్యతతో ఉత్సవాలను నిర్వహిద్దాం

**గణేష్ ఉత్సవాలు, భక్తితో జరుపుకుందాం**

**వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**

**వెంకటాపూర్. ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు కోరారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు, తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు పాటించాల్సిన కొన్ని ముఖ్య సూచనలు,గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల నుండి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని కోరారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించదలచిన ప్రతి నిర్వాహకుడు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




అని తెలిపారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ పోలీస్
*+¿ù:https://policeportal.tspolice.gov.in/indexNew1.htm
చేయాలని కోరారు.మండపాల ఏర్పాటు సమయంలో ప్రజల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద భద్రతా చర్యలు పాటిస్తూ, నిర్వాహకులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ వైరింగ్, విద్యుత్ కనెక్షన్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలి అని సూచించారు.ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎటువంటి చర్యలకు పాల్పడకూడదని కోరారు. డీజేలకు అనుమతి లేదు అని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించి డీజేలు నిర్వహించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉత్సవాల నిర్వహణలో యువత, నిర్వాహకులు మరియు భక్తులు సంయమనం పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. భక్తితో వినాయకుడిని ఆరాధిద్దాం ,బాధ్యతతో ఉత్సవాలను నిర్వహిద్దాం.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం లేకుండా గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం.పోలీస్ శాఖకు సహకరిద్దాం. అని సమావేశంలో కోరారు. సమావేశాంలో నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల రత్నం... మోతీబాయి

**ఆదివాసీలు, మహిళల హక్కుల కోసం అంకితమైన జీవితం: హక్కుల సంఘాల నేతలు**

**ఎన్టీపీసీలో ఘనంగా 'రాధక్క' సంస్మరణ సభ**

**రామగుండం, ఎన్టీపీసీ, సెప్టెంబర్ 13 (పీపుల్స్ న్యూస్)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన తొలితరం మహిళా మావోయిస్టు నేత, ఆదివాసీ సామాజిక పోరాట యోధురాలు కుర్సెంగే మోతీబాయి అలియాస్ రాధక్కకు ఆదివారం రామగుండం మండలం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో ఘనంగా సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెల 31న అనారోగ్యంతో ఆదిలాబాద్ రిమ్స్‌లో ఆమె మృతి చెందిన నేపథ్యంలో ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాధక్క తన జీవితాన్ని



ఆదివాసీలు, పేదలు, మహిళల హక్కుల పోరాటాలకే అంకితం చేశారని కొనియాడారు. 1984లో పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరిన ఆమె, సిర్పూర్ దళంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ సుమారు 28 ఏళ్లపాటు అజ్ఞాతంలో ప్రజల కోసం పనిచేశారన్నారు. మావోయిస్టు పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ మాజీ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. ఆమె జీవితం ఆదివాసీ సమాజ పోరాట చరిత్రలో భాగమని, రాధక్క ఆశయాలను, హక్కుల పోరాటాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మావోయిస్టు నాయకులు మల్లా రాజరెడ్డి, కంకణాల రాజిరెడ్డి, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు, ప్రొఫెసర్ ఖాసీం, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు గోడం గణేష్, వివిధ ప్రజా, కార్మిక, రైతు, సామాజిక సంఘాల నాయకులు, రాధక్క కుటుంబ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారులు ఏటా రవి, ఆడెపు సమ్మన్నల ఆటపాటలు అలరించగా, సభకు హాజరైన వారంతా రాధక్క చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తూ ఘన నివాళులర్పించారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన జపాన్ దేశస్థులు

**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(పీపుల్స్ న్యూస్)**




**వెంకటాపూర్ సెప్టెంబర్13**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను సందర్శించిన జపాన్ దేశస్థులు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం రామప్ప దేవాలయం చరిత్ర ను శిల్పకళా వైభవాన్నిటూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలిసులు అరుణ్ కుమార్, శ్రీను, శ్రీకాంత్ దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మీదేవిపేటలో మట్టి వినాయకుల పంపిణీ













**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13( పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఆదాని అంబుజా సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయకులను ప్రజలకు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.మట్టి వినాయకులను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి హాని కలిగించే రసాయన పదార్థాల వినియోగాన్ని తగ్గించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీను, జి. శివకుమార్, టెక్నికల్ ఇంజనీర్లు సురేందర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు తండా రమేష్, కొమురవెల్లి కోటిలింగం, కటకం శివకుమార్, కొమురవెల్లి వేణు, ఎలిమిల్ల రఘు, గడ్డం సంతోష్, మెడికల్ షాప్ రమేష్, శ్రీను, సతీష్, కిరాణం మడిపోజు సాంబయ్య కొండ తిరుపతి రవిరాజా ఫోటో స్టూడియో పత్రి దశరథం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కాసుల ప్రవీణ్ మాతృమూర్తికి ముద్దం నర్సింహ యాదవ్ నివాళులు



**బాలానగర్ సెప్టెంబర్ 14 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీకి చెందిన పత్రిక విలఖరి ప్రవీణ్ మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ వారి నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శిచి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాతృమూర్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ముద్దం నర్సింహ యాదవ్ ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సత్యపాల్, గడ్డం నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథులే మేలు

**-- మట్టి వినాయక విగ్రహాలు, మొక్కల పంపిణీ**

**బాలానగర్ సెప్టెంబర్ 14 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బాలానగర్‌లో పర్యావరణ హిత కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలానగర్ శోభన సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కూతురు రాజు గౌడ్ ఆధ్వర్యంలో, హెల్పింగ్ హాండ్స్ సేవా ఫౌండేషన్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాలు, మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలు, మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వినాయకనగర్‌కు చెందిన నాయకులతో కలిసి ప్రజలకు మట్టి గణనాథులను అందజేశారు.

**-- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.......**

ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వాలకే పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించడంతో పాటు పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. రసాయనాలు, ఇతర హానికర పదార్థాలతో తయారైన విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు, నీటి వనరులు కలుషితమయ్యే




ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించగలమన్నారు.
అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కేవలం నాటడంతోనే బాధ్యత ముగిసిందని భావించకుండా, వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని కోరారు. మొక్కలను పెంచడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూతురు సత్యనారాయణ గౌడ్, శ్రీనివాసరావు, నర్రా దేవేందర్ రెడ్డి, కందుల రమేష్, సిద్దిరాములు గుప్తా, నాగరాజ్, మానేపల్లి రాము తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే హెల్పింగ్ హాండ్స్ సేవా ఫౌండేషన్ ప్రతినిధులు కూతురు కవిత, కూతురు లిఖిత, కూతురు జోతీశ్వర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."భక్తితో మట్టి గణనాథుడిని పూజిద్దాం.. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన.. హెచ్‌ఎం సహా ముగ్గురిపై వేటు

**పోలవరం జిల్లా**
అడ్డతీగల మండలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని గర్భం దాల్చిన ఘటనపై ఏపీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించి ంది. విధుల్లో నిర్లక్ష్యం వహించినం దుకు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలితో సహా ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) రుక్మాండయ్య వివరాలు వెల్లడించారు. పాఠశాల హెచ్‌ఎం దూడ శాంతమతి, హాస్టల్ వార్డెన్ పల్లాల విజయగంధం, తరగతి ఉపాధ్యాయురాలు కాకూరి లోవమ్మలను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. సిబ్బంది పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ దురదృష్టకర సంఘటన జరిగిందని ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు.ఈ దారుణానికి పాల్పడిన పాఠశాల వంట మనిషి మంగరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు రుక్మాండయ్య పేర్కొన్నారు. బాధితురాలికి అవసరమైన వైద్య సహాయం, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై శాఖాపరమైన విచారణ కూడా కొనసాగుతోందని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**-- బాలానగర్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ**



బాలానగర్ సెప్టెంబర్ 14 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని బాలానగర్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సూచనల మేరకు బాలానగర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం రాజు కాలనీలోని గాంధీ బొమ్మ వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఖమ్మం కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ హాజరై భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రసాయనాలు, ఇతర హానికర పదార్థాలతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మాదిరిగానే స్థానిక సంస్థలు, పర్యావరణ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, నిమజ్జనం అనంతరం కూడా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని కోరారు. భక్తి.. పర్యావరణ పరిరక్షణ.. రెండూ కలిసేలా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి అని నాయకులు పిలుపునిచ్చారు. ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడంపై స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధుమోహన్, సీనియర్ నాయకులు సత్యాపాల్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, ,దండు రవి గౌడ్, జల్లా శివ, జావీద్, భారత్, మహిళా నాయకురాళ్లు సాయి భారతి, పద్మావతి, ఊర్మిళ, శ్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన - ఒక్కరోజే 2.22 లక్షల కేసులు పరిష్కారం



**విజయనగరం:** జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హరి, హైకోర్టు న్యాయసేవల కమిటీ ఛైర్మన్ జస్టిస్ బట్టు దేవానంద్ మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 441 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. శనివారం సాయంత్రా నికి రాజీకి అవకాశమున్న 2,22,770 కేసులను ఇరువర్గాల మధ్య సామరస్యపూర్వకంగా పరిష్కరించారు.హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో మొత్తం నాలుగు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహించారు. జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ ఆలపాటి గిరిధర్, జస్టిస్ చింతలపూడి పురుషోత్తం కుమార్‌లు ఆయా బెంచ్‌లకు అధ్యక్షత వహించారు. 76 కేసులను పరిష్కరించారు. రూ.1.26 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీచేశారు. అలాగే విశాఖపట్నం లోని రుణ వసూళ్ల ట్రైబ్యునల్(డీఆర్టీ) బెంచ్‌లో 13 కేసులను పరిష్కరించి రూ.46.11 కోట్ల పరిహార చెల్లింపునకు అవార్డులు జారీచేశారు.సామరస్యపూర్వకంగా పరిష్కరించడం : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని గురజాల కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 43 ఏళ్లనాటి 71.51 ఎకరాల భూసేకరణకు సంబంధించిన అప్పీళ్లను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం విశేషం. సుదీర్ఘ కాలం కొనసాగిన వివాదానికి పరస్పర అంగీకారంతో తెరపడింది. దీంతో భూములిచ్చిన రైతులకు ఉపశమనం లభించింది. మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామంలో 400/220 కేవీ సబ్‌స్టేషన్‌ఏర్పాటు కోసం 1983లో 71.51 ఎకరాలు వ్యవహారమైగురజాలలోని పదో అదనపు జిల్లా కోర్టులో 24 అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఈ అప్పీళ్లను ఇరుపక్షాల మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కరించారు. ఈ కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చిన రైతులు, పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న న్యాయాధికారులను గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి(పీడీజే) బి.సాయి కల్యాణ చక్రవర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందించారు. గుంటూరు జిల్లా న్యాయశాఖ మరో రికార్డు : రాష్ట్రస్థాయిలో సివిల్ కేసుల పరిష్కారంలో ఉమ్మడి గుంటూరు జిల్లా న్యాయశాఖ మరోసారి రికార్డు సృష్టించింది. జాతీయ లోక్ అదాలత్‌లో వరుసగా ఆరోసారి మొదటిస్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాధ్యమైంది. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,041 సివిల్ కేసుల పరిష్కారంతో ఉమ్మడి గుంటూరు జిల్లా తొలిస్థానంలో, 489 కేసుల పరిష్కారంతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో, 446 కేసుల పరిష్కారంతో కృష్ణాజిల్లా మూడోస్థానంలో నిలిచాయి.

# వైసీపీలో కీలక మార్పులు.. పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్



**గుంటూరు :**వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు నేతలకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధానంగా ప్రాంతీయ సమన్వయకర్తల (రీజనల్ కోఆర్డినేటర్ల) నియామకాల్లో ఈ మార్పులు జరిగాయి.తాజా మార్పుల ప్రకారం.. ఎంపీ వై.వి. సుబ్బారెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. గతంలో ఆయన కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను పర్యవేక్షించేవారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి ప్రకాశం జిల్లాల సమన్వయ బాధ్యతలను అప్పగించారు. ఇక మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉమ్మడి నెల్లూరు జిల్లా బాధ్యతలకు పరిమితం చేశారు.ఇదే క్రమంలో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గానికి చెందిన బీరక సురేంద్రబాబును రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. వీటితో పాటు డీఎస్సీ-2025లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు ఒక పోరాట కమిటీని, న్యాయపోరాటం కోసం లీగల్ సెల్‌ను కూడా జగన్ ఏర్పాటు చేశారు.డీఎస్సీ పోరాట కమిటీలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తమడం కల్పలత, పానుగంటి చైతన్య, రవిచంద్ర ఉండగా.. లీగల్ సెల్‌లో పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జీవీఎస్ కిషోర్‌లను సభ్యులుగా నియమించారు.

# గోవా వెళ్లి అశోక్ గజపతిరాజు ఆశీస్సులు అందుకున్న చిన్న శ్రీను



**విజయనగరం:** ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. గోవాలో జరిగిన ఈ భేటీలో ఆయన కుమార్తె సిరి సహస్ర కూడా ఉన్నారు.గోవాలోని గవర్నర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో అశోక్ గజ పతిరాజు.. చిన్న శ్రీనుకు, ఆయన కుమార్తెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా టీడీపీ ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కూడా వారితో పాటు ఉండి, చిన్న శ్రీను కుటు ంబానికి ఆతిథ్యం ఇచ్చారు.సమావేశం అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చం ద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఆదేశాలను, అలాగే అశోక్ గజపతిరాజు వంటి పెద్దల సూచనలను తాను తు.చ. తప్పకుండా పాటిస్తానని స్పష్టం చేశారు. కేవలం ఆయన ఆశీస్సు లు, మార్గనిర్దేశం కోసమే ప్రత్యేకంగా కలిసినట్లు వివరించారు.కాగా, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు మేనల్లుడైన చిన్న శ్రీను, ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి తన కుమార్తె సిరి సహస్రతో కలిసి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఉండవల్లిలో చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో విజయనగరం ు సీనియర్ నేత అశోక్ గజపతి రాజుతో చిన్న శ్రీను భేటీకి రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?




**విజయనగరం జిల్లా :**భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయానికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమానాశ్రయం చేరుకునేందుకు ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పించారు, ఏయే సమయాల్లో బస్సులు తిప్పుతున్నారు, ఎన్ని విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి, ఆయా సమయాలకు తగ్గట్టు రవాణా సౌకర్యం ఉందా తదితర వివరాలను తమ ముందు ఉంచాలని ఆదేశించింది.విచారణ వాయిదా వేసిన కోర్టు : ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సివిల్, వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్?ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్ వేశారు.ప్రయాణికుల ఇబ్బందులు: వారి తరఫున న్యాయవాది వి.లక్ష్మీహరీశ్? వాదనలు వినిపిస్తూ భోగాపురం విమానాశ్రయం చేరుకోవడానికి పెద్ద సమస్యగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అన్నారు. బస్సుల సౌకర్యం లేదన్నారు. ఒకసారిగా విశాఖ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భోగాపురం విమానాశ్రయానికి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలేమిటో చెప్పాలని ఏజీని ప్రశ్నించింది.ప్రభుత్వ వివరణకు కోర్టు సూటి ప్రశ్న : రాష్ట్రప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ సాధారణ రవాణా బస్సుల సౌకర్యంతో పాటు అదనంగా 20 ఎలక్ట్రికల్ బస్సులు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నడుస్తున్నాయన్నారు. కార్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాదనలపై ధర్మాసనం స్పందిస్తూ రాత్రి ఏడు గంటల తర్వాత విమానాలు రాకపోకలు సాగించడం లేదా అని ప్రశ్నించింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన బస్సులు సరిపోవేమోనని అభిప్రాయపడింది. విమానాల రాకపోకల సమయం, ఆ సమయాల్లో కల్పించిన రవాణా సౌకర్యాలేమిటో కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది.

# వినాయక చవితి వేళ... పురాణపండ 'గౌరీపుత్ర' సందడి



**విజయవాడ:**పురాణపండ శ్రీనివాస్ 'గౌరీపుత్ర నమస్తేస్తు' గ్రంథం ఈ పుస్తకానికి భక్తుల నుంచి భారీ స్పందన వ్రతకల్పం, స్తోత్ర వ్యాఖ్యానాలతో ఆకట్టుకు ంటున్న కంటెంట్‌అందమైన చిత్రాలు, నాణ్యమైన ముద్రణతో ప్రత్యేక రూపకల్పనవేల సంఖ్యలో భక్తుల చేతుల్లో కనిపిస్తున్న ఆధ్యాత్మిక గ్రంథంప్రముఖ ఆధ్యాత్మిక రచయిత, జ్ఞాన మహాయజ్ఞకేంద్రం వ్యవస్థాపకులు పురాణపండ శ్రీనివాస్ రచించిన 'గౌరీపుత్ర నమస్తేస్తు' అనే గ్రంథం గణేశ నవరాత్రుల సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు సహా పలు ప్రధాన నగరాల్లో ఈ పుస్తకానికి భక్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది.ఈ గ్రంథంలో శ్రీ వరసిద్ధి వినాయక వ్రతకల్పంతో పాటు ఆదిశంకరాచార్యులు, ప్రాచీన రుషులు రచించిన ముఖ్యమైన స్తోత్రాలు ఉన్నాయి. వీటికి పురాణపండ శ్రీనివాస్ అందించిన వ్యాఖ్యానం సరళమైన, సౌందర్యవంతమైన భాషలో ఉండటంతో పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటోందని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అరుదైన గణపతి వర్ణ చిత్రాలు, ఆకర్షణీయమైన డిజైన్‌తో పుస్తకం ప్రత్యేకంగా నిలుస్తోంది. తెలంగాణ సచివాలయంలోని పలువురు అధికారులు సైతం పుస్తక రూపకల్పన, కంటెంట్‌ను మెచ్చుకుంటున్నారు. ఏ ఫోర్ సైజులో, జపాన్ ఆర్ట్ పేపర్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో అత్యంత నాణ్యంగా ముద్రించిన ఈ పుస్తకం వేల సంఖ్యలో భక్తులకు చేరువైంది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ బడా గణేశ్ మండపంతో పాటు కూకట్‌పల్లి, మణికొండ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు, పలు ప్రముఖ కాలనీలలో భక్తుల చేతుల్లో ఈ గ్రంథం కనిపిస్తోంది.కిమ్స్ హాస్పిటల్స్ ఛైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, వారాహి చలనచిత్రం అధినేత సాయి కొర్రపాటి వంటి ప్రముఖుల సహకారంతో ఈ పుస్తకాన్ని భక్తులకు అందిస్తున్నారు. దాదాపు 100 పేజీలతో, మంత్ర, తంత్ర, యంత్రాత్మక విశేషాలతో కూడిన ఈ గ్రంథాన్ని ఒక "మంగళ మంత్ర పేటిక"గా తీర్చిదిద్దారు. రచపఫోర్ సైజులో, జపాన్ ఆర్ట్ పేపర్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో యితగా పురాణపంఏ ఫోర్ సైజులో, జపాన్ ఆర్ట్ పేపర్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో డ శ్రీనివాస్ శైలికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని, వారందరికీ ఈ గణపతి నవరాత్రుల వేళ 'గౌరీపుత్ర నమస్తేస్తు' ఒక అక్షర కానుకగా నిలిచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పిడుగు శబ్దానికే ఆగిన గుండెలు.. పల్నాడులో ఇద్దరు మహిళల మృతి



**పల్నాడు జిల్లా:** పల్నాడు జిల్లాలో పిడుగుల ధాటికి ఇద్దరు వృద్ధ మహిళలు మృతి చెందిన విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. నరసరావుపేట మండలంలోని వేర్వేరు గ్రామాల్లో ఈ దుర్ఘటనలు జరిగాయి.వివరాల్లోకి వెళితే..నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తల్లపనేని నాగమ్మ (63) పిడుగుపాటుకు సంభవించిన భారీ శబ్దానికి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆ వెంటనే ఆమె గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు.అలాగే సమీపంలోని లక్ష్మీపురం గ్రామంలో మేకల వెంకాయమ్మ (60) కూడా పిడుగుల గర్జనకు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో ఆమెకు గుండెపోటు రావడంతో ప్రాణాలు విడిచారు. పిడుగుల ధాటికి వెలువడిన భారీ శబ్దాల కారణంగానే తమ వారు మరణించారని మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

సోమవారం, సెప్టెంబర్ 14, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# సాంకేతికత, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చుకుంటున్నారు: బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ఆందోళన




**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ సదస్సులో మాట్లాడిన మోదీ సాంకేతికత, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఉమ్మడి ప్రగతికి, శ్రేయస్సుకు ఆటంకం కలిగిస్తుందని హెచ్చరించారు. భారత్ అధ్యక్షతన బ్రిక్స్ కూటమిలో స్థితిస్థాపకత,ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత అనే నాలుగు మూలస్తంభాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు. 'బ్రిక్స్ ఇంటిగ్రేటెడ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్', విపత్తుల ముందస్తు హెచ్చరికల డేటా ఇంటిగ్రేషన్ మార్గదర్శకాలపై కూటమిలో ఏకాభిప్రాయం కుదిరిందని ప్రధాని వెల్లడించారు."మేం మా ప్రయత్నాలన్నింటినీ స్థితిస్థాపకత, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత అనే నాలుగు మూలస్తంభాలపై కేంద్రీకరించాం. మీ అందరి సహకారం, మద్దతుతో మన ఉమ్మడి లక్ష్యాన్ని, అందరికీ లాభదాయకమైన సహకారంగా మార్చగలిగినందుకు నాకు సంతోషంగా ఉంది. నేడు ప్రపంచంలో ఉద్రిక్తతలు నిరంతరం పెరుగుతున్నాయి. సామాన్య మానవుని జీవితంపై వాటి ప్రతికూల, విస్తృత ప్రభావం తీవ్రంగా పడుతోంది. మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరా గొలుసు అంతరాయాలు ప్రపంచంలో ఒకే ప్రాంతానికి పరిమితం కాదని నిరూపించాయి. అందుకే బ్రిక్స్ దేశాల సమూహంలో బంధాన్ని పెంపొందించడంపై మేం ప్రత్యేక దృష్టి సారించాం. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటికి సన్నద్ధమై ఉండటం, తక్షణ చర్యలు తీసుకోవడం కూడా అంతే అవసరం. ఇదే ఆలోచనా విధానంతో, అంటువ్యాధుల నివారణ, స్పందన కోసం 'బ్రిక్స్ ఇంటిగ్రేటెడ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్' ఏరో బంధాన్ని పెంపొందించడంపై మేం ప్రుటుపై ఏకాభిప్రాయం కుదిరింది. విపత్తు నిర్వహణ కోసం 'ఎర్లీ వార్నింగ్ డేటా ఇంటిగ్రేషన్ గైడ్‌లైన్స్ కూడా రూపొందించాం."-కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాల నమ్మకం మరింత పెరిగింది : మోదీ ప్రస్తుతం బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాల నమ్మకం మరింత పెరిగిందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఎందుకంటే ఇక్కడ వారి గొంతుక వినబడుతోందని, వారి అనుభవాలకు గౌరవం దక్కుతుందని అన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి బ్రిక్స్ సమైక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని, మానవాళి వికాసానికి బ్రిక్స్ దేశాలు కృషి చేస్తాయని అన్నారు. పరస్పర ో బంధాన్ని పెంపొందించడంపై మేం ప్రసహకారంతో బ్రిక్స్ దేశాలు మరింత సుస్థిరాభివృద్ధి సాధించో బంధాన్ని పెంపొందించడంపై మేం ్రాలని చెప్పారు.డిజిటల్ వ్యవసాయంపై బ్రిక్స్ నెట్‌వర్క్ రైతులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందన్నారు ప్రధాని మోదీ. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్ మన స్టార్టప్‌లను, ఇంక్యుబేటర్‌లను అనుసంధానిస్తుందని అన్నారు. "వినూత్న, విస్తరించే పరిష్కారాలను ప్రోత్సహించడానికి మేము బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాదించాం. ఏఐ, జియోస్పేషియల్ టెక్నాలజీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లను రైతుల వాస్తవ అవసరాలకు అనుగుణంగా అనుసంధానిస్తాం. సాంకేతికత, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చడం మన ఉమ్మడి పురోగతికి ఆటంకం కలిగించవచ్చు. అందువల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో మేము సమ్మిళితత్వానికి ప్రాధాన్యం ఇచ్చాం. అని ప్రధాని మోదీ అన్నారు.సభ్య దేశాల అధినేతలతో మోదీ గ్రూప్ ఫోటోబ్రిక్స్ సదస్సులో ఆసక్తికరో బంధాన్ని పెంపొందించడంపై మేం ప్ర ఘట్టం చోటుచేసుకుంది. దిల్లీలో ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు హాజరైన సభ్య దేశాల అధినేతలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ గ్రూప్ ఫోటో దిగారు. ఈ ఫోటోలో ప్రధాని మోదీ మధ్యలో నిలబడగా, ఆయనకు ఇరువైపులా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నిలబడటం అందరి దృష్టిని ఆకర్షించింది. అగ్రనేతలందరూ ఇలా ఒకే వేదికపై చేరి ఉత్సాహంగా ఫోటోలకు పోజులివ్వడం బ్రిక్స్ దేశాల మధ్య ఉన్న సత్సంబంధాలకు, ఐక్యతకు అద్దం పడుతోంది

# ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య.




**ఢిల్లీ:** భోపాల్ నుంచి ఢిల్లీ వెళు_న్న ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో జైపూర్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటన ఆదివారం ఉదయం జరిగింది. విమానంలోని ప్రయాణికులు అందరూ సురక్షితంగా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. ఎయిరిండియా సంస్థకు చెందిన ఏఐ-1886 అనే విమానం మధ్యప్రదేశ్, భోపాల్ నుంచి ఆదివారం ఉదయం ఢిల్లీకి బయల్దేరింది.ఉదయం 8.25 గంటలకు భోపాల్ నుంచి బయల్దేరాల్సి ఉంది. అయితే, కాస్త ఆలస్యంగా 8.47 గంటలకు బయల్దేరింది. షెడ్యూల్ ప్రకారం ఈ విమానం ఉదయం 9.55 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ అవ్వాలి. కానీ, విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా రాజస్థాన్‌లోని జైపూర్‌కు మళ్లించాల్సి వచ్చింది. చివరకు 9.40 గంటల సమయంలో జైపూర్‌లో సేఫ్‌గా ల్యాండ్ అయింది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని విమానయాన సంస్థ వెల్లడించింది. అయితే, విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్య ఏంటి అనే వివరాలు మాత్రం తెలియరాలేదు.విమానాన్ని జైపూర్‌లో ల్యాండ్ చేయడం వల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. విమానాల్లో ఇటీవల పలు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. రెండు రోజుల క్రితం ఇండిగో విమానానికి కూడా శుక్రవారం ఇలాంటి సాంకేతిక సమస్యే తలెత్తింది. నాగ్‌పూర్ నుంచి విమానం హైదరాబాద్ వస్తుండగా సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం బయల్దేరిన కాస్సేపటికే ఈ సమస్యను గుర్తించారు. వెంటనే తిరిగి విమానాన్ని నాగ్‌పూర్ ఎయిర్‌పోర్టులోనే ల్యాండ్ చేశారు. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు. తర్వాత వేరే విమానంలో వారిని హైదరాబాద్ తీసుకొచ్చారు.

# ఢిల్లీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాకేశ్ మెహతా ఆత్మహత్య..!



**ఢిల్లీ :**ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాకేశ్ మెహతా ఆత్మహత్య చేసుకున్నారు. 74 ఏళ్ల రాకేశ్ మెహతా తీవ్ర విషాదకర రీతిలో ప్రాణాలు తీసుకున్నారు. నోయిడా సెక్టార్-82 లోని కేంద్రీయ విహార్-2 సొసైటీలో ఉన్న తన ఫ్లాట్‌లో ఆయన ఉరివేసుకున్నారు. మృతదేహం వద్ద లభ్యమైన సూసైడ్ నోట్‌లో తాను గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మానసిక ఆందోళనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు.రాకేశ్ మెహతా 1975 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి. మాజీ ముఖ్యమంత్రి దివంగత షీలా దీక్షిత్ హయాంలో ఆయన 2007 నుంచి మూడేళ్లకుపైగా ఢిల్లీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఎంసీడీ కమిషనర్‌గా పనిచేయడంతోపాటు, 2010లో ఢిల్లీ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణలోను, ఢిల్లీ రవాణా, విద్యుత్ విప్లవాత్మక మార్పుల్లో ఆయన కీలక భూమిక పోషించారు. గత ఐదేళ్లుగా ఆయన ఈ నోయిడా ఫ్లాట్‌లో ఒంటరిగా నివసిస్తున్నారు. ఆయన భార్య (రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి) డెహ్రాడూన్‌లో నివసిస్తుండగా, కుమార్తె లండన్‌లో ఉన్నారు.కుటుంబసభ్యులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అపార్ట్‌మెంట్ సెక్యూరిటీ వెళ్లి చూడగా ఆయన ఉరివేసుకుని కనిపించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం- దాదాపు ఖరారు అయినట్లే




**న్యూ ఢిల్లీ :**భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం దా దాపు ఖరారైనట్లు కేంద్ర వాణిజ్య కార్యదర్శి రా జేశ్ అగర్వాల్ తెలిపారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై ఇరు దేశాలు ఇంకా చర్చిస్తున్నాయని పేర్కొన్నారు. సరైన సమయంలో ఒప్పందంపై సంతకాలు చేస్తామని స్పష్టం చేశారు. ఇరు దేశాలు పరస్పరం తమ మార్కెట్లలో ప్రాధాన్య ప్రాప్యత కల్పించుకునే విధంగా ఒప్పందాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముంబయిలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్- 2026 సందర్భ ంగా మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు."భారత్ సాధారణంగా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్?ఎన్) టారిఫ్ విధానాన్ని అనుసరిస్తుంది. అమెరికా ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ టారిఫ్‌ల విధానంలో పనిచేస్తోంది. దీంతో భారత్‌కు వ్యత్యాసాలను, ప్రాధాన్య మార్కెట్ ప్రాప్యత కల్పించేలా ఒక ప్రత్యేక వ్యవస్థ అవసరం. ఇరువైపులా వ్యాపార వర్గాలు ఇప్పటికే చురుకుగా పరస్పరం చర్చలు జరుపుతున్నాయి. రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన సమగ్ర అవగాహనపై వ్యాపార సంస్థలు సంతృప్తిగా ఉన్నాయి. అలాగే భారత్-చిలీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్?టీఏ) తుది దశకు చేరింది. కొన్ని అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. వచ్చే రెండు, మూడు నెలల్లో గణనీయమైన పురోగతి ఉంటుందని ఆశిస్తున్నాం. ఇక భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏను వీలైనంత త్వరగా అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అక్టోబర్‌లో ఇది అమలులోకి వచ్చే అవకాశం ఉంది"--రాజేశ్ అగర్వాల్, కేంద్ర వాణిజ్య కార్యదర్శిఎగుమతులపై రవాణా ఖర్చుల ప్రభావం తక్కువే ఎగుమతిదారులను ప్రభావితం చేస్తున్న రవాణా ఖర్చుల గురించి రాజేశ్ అగర్వాల్ మాట్లాడారు. అంతర్జాతీయ సరుకు రవాణా ఖర్చులు పెరగడం వల్ల ఎగుమతిదారులు ప్రభుత్వం సారించిందని తెలిపారు. ఎగుమతిదారులకు తగినంత షిప్‌లు, కంటైనర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రవాణా ఆలస్యాలు, అదనపు వ్యయాలను తగ్గించేందుకు ప్రభుత్వం ఎగుమతి దారులతో కలిసి పనిచేస్తోందన్నారు. అయితే ప్రస్తుతానికి అధిక ఫ్రైట్ ఛార్జీల ప్రభావం అంచనా వేసినంత తీవ్రంగా కనిపించడం లేదని తెలిపారు. తొలి నాలుగు నెలల్లో దేశ ఎగుమతులు 15 శాతానికిపైగా పెరగడమే ఇందుకు సంకేతమని పేర్కొన్నారు. ప్రపంచ ఫిన్‌టెక్ మార్కెట్‌లో భారత్‌కు భారీ అవకాశాలుభారత్ డిజిటల్ చెల్లింపులు, రుణాలు, బీమా, ట్రేడ్ ఫైనాన్స్ రంగాల్లో సాధించి అనుభవాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని రాజేశ్ అగర్వాల్ అన్నారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత ఫిన్‌టెక్ సేవలకు విస్తృత అవకాశాలున్నాయని చెప్పారు. విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి పంపే నగదుపై ప్రస్తుతం సగటున 5--6 శాతం వరకు రెమిటెన్స్ ఛార్జీలు ఉంటున్నాయని తెలిపారు. వీటిని 3 శాతానికి తగ్గించగలిగితే భారతీయ వలస కార్మికుల చేతికి అదనంగా 500 కోట్ల డాలర్ల వరకు చేరే అవకాశం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే స్థాయిలో ఛార్జీలు తగ్గితే వలస జనాభాకు దాదాపు 3,000 కోట్ల డాలర్ల ప్రయోజనం కలగవచ్చని వివరించారు.ప్రపంచ ఈ కామర్స్ వాణిజ్యం సుమారు ట్రిలియన్ డాలర్ల స్థాయిలో ఉండగా, అందులో భారత వాటా ప్రస్తుతం దాదాపు 500 కోట్ల డాలర్లేనని అగర్వాల్ తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదేళ్లలో భారత్ తొమ్మిది వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని తెలిపారు. వాటి పరిధిలో ఉన్న దేశాల మొత్తం జీడీపీ విలువ సుమారు 60 ట్రిలియన్ డాలర్లు అని చెప్పారు.

# జాతీయ క్రీడా చట్టం పరిధిలోకి వీటిని ఎందుకు తీసుకురాకూడదని సుప్రీం ప్రశ్న



**న్యూ ఢిల్లీ :**భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లను 'జాతీయ క్రీడా పరిపాలన చట్టం, 2025' పరిధిలోకి ఎందుకు తీసుకురాకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బీసీసీఐ వ్యవహారానికి సంబంధించి కొన్ని క్రికెట్ సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేస్తూ అత్యున్నత ధర్మాసనం మంగళవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. చీఫ్? జస్టిస్? సూర్యకాంత్?, జస్టిస్? జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్? వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారణ చేసింది. తమ ఆఫీస్? బేరర్ల సేవా నిబంధనలు ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ క్రీడా పరిపాలన చట్టం, 2025 పరిధిలోకి ఎందుకు రాకూడదో తెలుసుకొని, తగిన సమాచారం ఇవ్వాలని ధర్మాసనం బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్లకు తరఫున హాజరైన న్యాయవాదులను ఆదేశించింది.వాస్తవానికి, సుప్రీంకోర్టు 2014 నుంచి బీసీసీఐకి సంబంధించిన ఒక పిటిషన్?ను విచారణ చేస్తోంది. దీనిపై అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక అనుబంధ పిటిషన్లు దాఖలవుతూనే ఉన్నాయి. అత్యంత సంపన్నమైన క్రికెట్ బోర్డుగా బీసీసీఐకు పేరుంది. దీనికి ఒక ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించడం కోసం, సుప్రీంకోర్టు గతంలో మాజీ సీజేఐ ఆర్?.ఎం.లోధా నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత బీసీసీఐ నిర్మాణం, నిర్వహణ, పనితీరులో సంస్కరణలకు సంబంధించి ఆ కమిటీ చేసిన సిఫార్సులను అత్యున్నత న్యాయస్థానం ఆమోదించింది. 2022 సెప్టెంబర్?లో బీసీసీఐ రాజ్యాంగంలో సవరణలు చేయడానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. దీని ప్రకారం ఒక ఆఫీస్? బేరర్? రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్?లో 6 సంవత్సరాలు, బీసీసీఐలో 6 సంవత్సరాలు కలిపి 12 ఏళ్లపాటు నిరంతరాయంగా పనిచేయవచ్చు. ఆ తర్వాత సదరు వ్యక్తి మళ్లీ ఆఫీస్ బేరర్?గా పనిచేయాలంటే, కచ్చితంగా మూడు సంవత్సరాల విరామ కాలం (కూలింగ్-ఆఫ్? పీరియడ్?) తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఒక ఆఫీస్? బేరర్ బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ సంఘంలో ఒక నిర్దిష్ట పదవిలో వరుసగా రెండు పర్యాయాలు పనిచేసిన తర్వాత, తప్పనిసరిగా మూడేళ్ల విరామ కాలం పాటించాల్సి ఉంటుంది. అయితే గతంలో అత్యున్నత న్యాయస్థానం ఆమోదించిన బీసీసీఐ రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర క్రికెట్ సంఘంలో లేదా బీసీసీఐలో మూడేళ్ల చొప్పున వరుసగా రెండు పర్యాయాలు పనిచేసిన ఎవరైనా సరే, తప్పనిసరిగా మూడేళ్ల కూలింగ్-ఆఫ్? కాలం పాటించాల్సి ఉండేది.ఈ 2026 మే నెలలో క్రీడా సంస్థల నిర్వహణను మెరుగుపరచడానికి, వివాదాలను వేగంగా పరిష్కరించడం కోసం కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ "జాతీయ క్రీడా పరిపాలన చట్టం" (ఎన్?ఎస్?జీ) కింద కొత్త నిబంధనలను నోటిఫై చేసింది. బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్లు ఈ ఎన్?ఎస్?జీ చట్టం, దాని కింద రూపొందించిన నిబంధనల పరిధిలోకి రావడానికి అంగీకరిస్తే, క్రికెట్ సంస్థల పనితీరు, నిర్వహణకు సంబంధించిన అన్ని కేసులు స్పోర్ట్స్ ట్రిబ్యునల్ పరిధిలోకి వస్తాయి. అంతేకాదు పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులు దానికే బదలీ అవుతాయి.

# సూరత్ టెక్స్‌టైల్ మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం



**సూరత్:**సూరత్‌లోని (గుజరాత్) సరోలీ ప్రాంతంలో బుధవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ భవనంలోని పై అంతస్తుల్లో ఒక్కసారి మంటలు చెలరేగడం పెను కలకలానికి దారి తీసింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖ స్పందించింది. సిబ్బంది 15 ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడం ప్రారంభించారు. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా? లేదా అనే వివరాలు ఇంకా తెలియాల్సింది. ఆస్తినష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలు కూడా ఇంకా తెలియరాలేదు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, బుధవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. దాదాపు ఐదు గంటలుగా మంటలు ఎగసిపడుతూనే ఉన్నాయి. మంటలను అదుపు చేసేందుకు సిబ్బంది తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మార్కెట్‌లో భారీ స్థాయిలో వస్త్రాలను నిల్వ చేయడంతో ఆస్తినష్టం ఎక్కువగా ఉండవచ్చన్న భయాలు నెలకొన్నాయి.-

# కొత్త ప్రపంచ పటం .. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుకూలంగా ఇండియా ఓటు




**న్యూయార్క్:** కొత్త ప్రపంచ పటాన్ని రూపొందిస్తున్నారు. దీని కోసం ఐక్యరాజ్య సమితిలో తీర్మానాన్ని పాస్ చేశారు. ఆ తీర్మానానికి ఇండి యా అనుకూలంగా ఓటు వేసింది. వివిధ ఖండాలకు చెందిన భూభాగాన్ని మరింత కచ్చితత్వంగా చూపేందుకు కొత్త ప్రపంచ పటాన్ని రూపొందిస్తున్నారు. యూఎన్ జనరల్ అసెంబ్లీలో శుక్రవారం 193 సభ్య దేశాలు ఆ తీర్మానాన్ని ఆమోదించాయి. కరెక్ట్ ద మ్యాప్ అనే తీర్మానాన్ని యూఎన్‌లో ఆమోదించారు. భూగోళంలో ఉన్న ప్రాంతాలను సమంగా చూపించాలన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టారు. ముఖ్యంగా ఆఫ్రికాను దృష్టిలో పెట్టుకుని కొత్త వరల్డ్ మ్యాప్‌ను రూపొందించారు. టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఆ తీర్మానానికి అనుకూలంగా 164 దేశాలు ఓటు వేశాయి. ఈస్టోనియా, జార్జియా, లిథువేనియా, మాల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. కేవలం ఒక్క అమెరికా మాత్రమే ఆ తీర్మానాన్ని వ్యతిరేకించింది. 16వ శతాబ్దంలో రూపొందించిన మెర్కేటర్ ప్రొజెక్షన్ ద్వారానే ఇంకా ప్రపంచ వ్యాప్తంగా నావిగేషన్ ప్రక్రియ సాగుతోంది. విద్యా సంస్థలు, మీడియా, డిజిటల్, అఫీషియల్ వ్యవహారాల్లోనూ మెర్కేటర్ మ్యాప్‌ను ఫాలోఅయ్యేవారు. భూమధ్య రేఖకు దూరంగా ఉన్న ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఆ మ్యాప్‌లో తేడాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజా మ్యాప్‌తో ఆఫ్రికా, దక్షిణ అమెరికా,

# బ్రిక్స్ గాలా డిన్నర్‌లో వంటకాలు అదుర్స్



భారత్‌లో 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా జరుగుతోంది. మొదటి రోజు విజయవంతంగా పూర్తవ్వగా, రెండో రోజు చర్చలు ఆదివారం ఉదయమే ప్రారంభమయ్యాయి. అయితే శనివారం రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన బ్రిక్స్ గాలా డిన్నర్‌కు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా బ్రిక్స్ దేశాల నేతలు విందులో పాల్గొన్నారు. అయితే అందరి దృష్టిని కూడా ఆకర్షించిన విషయం మాత్రం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ విందుకు దూరంగా ఉండటం.శనివారం దిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు జిన్‌పింగ్ భారత్‌కు వచ్చారు. దాదాపు ఏడేళ్ల తర్వాత ఆయన భారత్‌లో అడుగుపెట్టారు. సదస్సులో పాల్గొన్న ఆయన ప్రధాని మోదీతో కీలక ద్వైపాక్షిక భేటీ కూడా నిర్వహించారు. ఆ తర్వాత జరిగిన గాలా డిన్నర్‌కు మాత్రం హాజరుకాలేదు. జిన్‌పింగ్ విందుకు ఎందుకు రాలేదనే దానిపై అధికారికంగా ఎలాంటి కారణం వెల్లడించలేదు. అయితే సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం, సుదీర్ఘ ప్రయాణం, సమయ వ్యత్యాసం కారణంగా అలసటకు గురయ్యారని తెలుస్తోంది. అందుకే హోటల్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకున్నట్లు సమాచారం. ఇక జిన్?పింగ్ ఆదివారం ఉదయం స్వదేశానికి బయలుదేరారు.విందులో ఏం పెట్టారు?మోదీ ఇచ్చిన ప్రత్యేక విందులో భారతీయ వంటకాలకు పెద్దపీట వేశారు. ప్రారంభ వంటకాలుగా 'ఖాండ్వీ మిల్లే', 'ఖుంబ్ గలౌటీ' వడ్డించారు. ఖాండ్వీ మిల్లేలో శనగపిండితో తయారు చేసిన రోల్‌కు ఆవాలు, కొబ్బరి, కరివేపాకు తాలింపు జత చేశారు. మామిడి, పెరుగు వంటి వాటితో దీనిని అందించారు. మష్రూమ్‌తో తయారు చేసిన ఖుంబ్ గలౌటీని కూడా ప్రత్యేకంగా వడ్డించారు. ప్రధాన వంటకాల్లో పన్నీర్ లబాబ్దార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టమాటా, షాలోట్స్‌తో చేసిన చిక్కటి గ్రేవీలో పన్నీర్ ముక్కలను ఉడికించి ఈ వంటకాన్ని సిద్ధం చేశారు.అలాగే హిమాలయాల్లో లభించే గుచ్చి మష్రూమ్‌తో గుచ్చి మార్మిక్ తయారు చేశారు. ఇందులో కుంకుమపువ్వు, ఎండుద్రాక్ష, బాదం వంటి వాటిని ఉపయోగించారు. దీనితో పాటు క్యారెట్, బీన్స్ పొరియల్, టమాటాతో చేసిన పప్పు చారు, మిల్లెట్ పులావ్, బీట్‌రూట్ రైటా, వివిధ రకాల భారతీయ రొట్టెలను వడ్డించారు. విందు చివర్లో భారతీయ స్వీట్లకు ప్రాధాన్యం ఇచ్చారు. ఓల్డ్ దిల్లీ ఫ్రూట్ క్రీమ్‌తో జిలేబీ, షాహ్‌తూత్ ఫిర్నీ వంటి డెజర్ట్‌లను అతిథులకు అందించారు.పాలు, బియ్యంతో నెమ్మదిగా ఉడికించి తయారు చేసిన ఫిర్నీపై తియ్యటి మల్బెర్రీ పండ్లను, గోల్డ్ లీఫ్‌ను అలంకరణగా ఉపయోగించారు. ఇలా భోజనంతో పాటు భారతీయ సంస్కృతిని కూడా ప్రపంచ నేతలకు పరిచయం చేసేలా విందును ఏర్పాటు చేశారు. 100 మందికి పైగా కళాకా రులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందులో భారత్‌తో పాటు ఇతర బ్రిక్స్ దేశాచేశారు. ఇందులో కుంకుమపువ్వు, ఎండుద్రాక్ష, బాదం వంటి వాటిని ఉపయోగించారు.ల కళా సంప్రదాయాలను ప్రదర్శించారు.పుతిన్ సహా పలువురు హాజరరష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా పలువురు బ్రిక్స్ నేతలు ఈ విందులో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరయ్యారు. సీనాల ఆధారంగా రెండు దేశాల సంబంధాలు ముందుకు సాగాలని మోదీ పేర్కొన్నారు.

# పారిశ్రామిక విప్లవం కోసం ముఖ్యమంత్రి గారు కృషి

**- ఇంటికొక పారిశ్రామికవేత్త లక్ష్యం**
**- పరిశ్రమల ఏర్పాటుకు 24 లక్షల కోట్ల పెట్టుబడులు**
**- ఎంఎస్ ఎం ఈ ద్వారా ప్రోత్సాహకాలు**
**- ఏపీ చాంబర్ ఎక్స్ పో ను సందర్శించిన మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, పివిఎన్ మాధవ్, విష్ణు కుమార్ రాజు గారు,**







**విశాఖపట్నం, సెప్టెంబర్ 13,**
ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. విశాఖపట్నం గాదిరాజు ప్యాలెస్ లో ఏపీ చాంబర్ 2026 ఆధ్వర్యంలో జరుగుతున్న ఎక్స్ పో కార్యక్రమాన్ని హోమ్ శాఖ మాత్యులు వంగలపూడి అనిత గారితో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు సందర్శించారు. ఎక్స్ పో లో

ఏర్పాటుచేసిన పలు విభాగాలను, దుకాణాలను పరిశీలన చేశారు. అనంతరం జరిగిన సభ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని తొలి సారిగా ఏపీ చాంబర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్స్ పో కి అద్భుతమైన స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు సారద్యంలో పారిశ్రామికవేత్తలను చైతన్యపరిచేందుకు ఎక్స్ పో నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎంఎస్ఎమ్ఈ ద్వారా నిర్వహించే ఎక్స్ పోలకు తప్పనిసరిగా మంత్రులు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సూచిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాల కాలంలోనే కూటమి ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటు కోసం 24 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు. 175 నియోజకవర్గాలలో 175 ఎంఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని, అందులో 19 పార్కులు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, 138 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ పార్కుల ద్వారా 2876 యూనిట్లను నూతనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఉద్యోగాలు కల్పించాలనే కృత నిచ్చయంతో ఉన్నారన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్తను ఏర్పాటు చేయడం, వ్యాపారం చేయడం ద్వారానే ఆర్థిక స్వావలంబన జరుగుతుందనే సంకల్పంతో ఎం ఎస్ ఎం ఈ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎనర్జీ అఫీషియన్స్ ద్వారా పార్కులకు ఒప్పందం చేయటం జరుగుతుందని, ప్రభుత్వ పోర్టల్ ద్వారా బ్యాంకు లోన్లకు సంబంధించి ఇబ్బందులను సైతం బ్యాంకర్లతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి కొండపల్లి తెలిపారు. ఎన్ ఆర్ డి సి ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్, మ్యానుఫ్యాక్చరర్స్ మరియు ఇతర యూనిట్ల వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఐ పి ఓ ల ద్వారా మంచి ఐడియాలు ఎవరు ఇచ్చినా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎం ఎస్ ఎం ఈ పార్కులలో చేసిన తయారీ వస్తువుల అమ్మకాల కోసం సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయటానికి మెటా ద్వారా ఒప్పందం చేసుకున్నామని ఇది కంపెనీల వారికి సువర్ణ అవకాశమన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ద్వారా తయారుచేసిన వస్తువులను ప్రపంచంలో మార్కెట్ చేయడం కోసం ఫ్లిప్కార్ట్, అమెజాన్ గ్లోబల్ సంస్థలతో ఒప్పంద నిర్వహణ కార్యరూపం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి ఎం ఎస్ ఎం ఈ ల పార్కుల కోసం అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ జిడిపి పెంచాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నారని మంత్రి కొండపల్లి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ఉత్తరాంధ్రలో అనేక పరిశ్రమలు వచ్చాయని వివరించారు. అలాగే పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలంటే రవాణా రంగం కూడా అభివృద్ధి చెందాలని అందులో భాగంగానే ప్రతి 150 కిలోమీటర్లకు ఒక పోర్టు, ప్రతి 200 కిలోమీటర్లకు ఒక విమానాశ్రయం, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక హెలిపాడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కొండపల్లి తెలిపారు. ఏపీ చాంబర్ వారి ద్వారా పరిశ్రమలు అభివృద్ధి చెందటానికి నూతన పాలసీ తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ వైపు ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడం కోసం వస్తున్నారని అది ఎంతో గర్వంగా ఉందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు మాట్లాడుతూ వైజాగ్ లో నిర్వహిస్తున్న ఎక్స్ పో కిమహిళా పారిశ్రామిక వేత్తలు సైతం రావడం సంతోషాన్ని కలిగ చేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాంతాలవారీగా క్లస్టర్ డెవలప్మెంట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందులో భాగంగానే వైజాగ్ ఫ్రూట్స్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ, పలాసలో జీడీ గింజల పరిశ్రమలను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చిత్తూరులో మామిడి సంక్షోభం ఎదుర్కొంటున్న రైతన్నల కోసం సోలార్ ద్వారా మామిడి పొడి చేయటానికి ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. అలాగే అనంతపురం ప్రాంతంలో అరటికాయల పొడి చేయటం కోసం, మచిలీపట్నం వన్ గ్రామ్ గోల్డ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. మన ప్రాంత ఖ్యాతిని కలగజేసే టాయ్స్ పార్కును ఏపీ చాంబర్స్ ద్వారా కృషి చేయాలన్నారు. అలాగే ఏపీ చాంబర్స్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఉన్న పరిశ్రమలను రక్షించడంతోపాటు కొత్త పరిశ్రమలను సృష్టించాలని, పాత పరిశ్రమలను ఏ విధంగా సంరక్షించాలో కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడుతూ వైజాగ్ మహానగరంలో ఎక్స్ పో లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో పది ఎకరాల స్థల సేకరణ చేయడంతో పాటు ఎక్స్పో మరియు ఎగ్జిబిషన్లకు అనుకూలంగా నిర్మాణం చేపట్టాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారిని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ లను కోరారు. కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ గారు మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహించిన ఎక్స్ పో విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రతిపాదనకు పారిశ్రామికవేత్తలు కలిసి రావటం సంతోషం కలిగించిందని అక్టోబర్ 7వ తారీఖు నిర్వహించే ఎం ఎస్ ఎం ఈ సమ్మిట్ ను కూడా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్ పర్సన్ కోరాటి రోష్ని అపరంజి, చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ పొట్లూరి భాస్కర రావు, జోన్ చైర్మన్ శోభన్ ప్రకాష్, వైస్ చైర్మన్ ఎం బి పవన్ కార్తీక్, జి శివకుమార్, శ్రీవల్లి, రావి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...




**ఏలూరు, సెప్టెంబరు 13:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి, సౌభాగ్యాలతో జీవించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని గణనాథుని ప్రార్థిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టరు కోరారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు



**విజయనగరం, సెప్టెంబర్ 13:**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణపయ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు చేకూరాలని కోరారు. ప్రతిష్ట సమయాలలో, విద్యుత్ అలంకరణ సమయంలో నిమజ్జన సమయాలలో చెరువులు, కాలవలు, ప్రాజెక్టులు వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే నిమజ్జనం, ఊరేగింపు కార్యక్రమాలలో పోలీసు అధికారులు తెలియజేసిన భద్రతా నియమాలను పాటించాలన్నారు. భక్తి పూర్వకంగా జరుపుకునే కార్యక్రమంలో శుభప్రదంగా జరగాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణ హితమైన వస్తువులతో పండుగను నిర్వహించాలని సూచించారు. వినాయక చవితిని ఆధ్యాత్మిక భావనలతో జరుపుకోవాలని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు.

# కామవరపుకోటలో 42 అడుగుల భారీ వినాయకుని విగ్రహం

**- ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ఎత్తైన విగ్రహం**
**- వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక కథనం**
**ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, (కింగ్ న్యూస్ ప్రతినిధి) సెప్టెంబర్ 13**



ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అత్యంత భారీ వినాయకుని విగ్రహం ఏలూరు జిల్లా కామవరపుకోటలో ఉంది. ఈ విగ్రహాన్ని స్థానిక శ్రీ లక్ష్మీ హయగ్రీవ పీఠం వ్యవస్థాపకులు, పంచ శతాధిక ఆలయ ప్రతిష్టాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉగాది పురస్కార అవార్డు గ్రహీత సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు (దుర్గ బాబు) ఆధ్వర్యంలో ధాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు. సాధారణంగా అనేక చోట్ల ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహాలు ఉండటం మనం చూస్తూ ఉంటాం. కానీ దానికి భిన్నంగా దుర్గబాబు ప్రత్యేకంగా కామవరపుకోటలో భారీ వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే తలంపుతో ఈ 42 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కామవరపుకోటలో అత్యంత పురాతనమైన ప్రాచీనమైన రాజుల కాలం నాటి వీరభద్ర స్వామి వారి ఆలయం ఖ్యాతి గడించింది. అలాగే ఊరికి ఈశాన్యం మూలన గుర్రాల చెరువు సమీపంలో ఈ భారీ విగ్రహం భక్తులను విశేషంగా అలరిస్తుంది. ద్వారకాతిరుమల, మద్ది ఆంజనేయ, గుంటుపల్లి బౌద్ధాలయాలకు వెళ్లే భక్తులు తప్పనిసరిగా ఈ ఎత్తయిన భారీ 42 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే ఈ విగ్రహం వద్ద వినాయక చవితి వేడుకలను స్థానికంగా ఉన్న యువత ఎంతో వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. ఆదిమూల గణపతిగా, విఘ్నాలు తొలగించే విఘ్నాధిపతిగా తొలి పూజలు చేస్తూ ఉంటారు. అయితే ఈ విగ్రహం వద్ద వార్షికోత్సవంతో పాటు, గణపతి హోమం, సిద్ధి బుద్ధి కళ్యాణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మరి ఎక్కడా లేనటువంటి భారీ విగ్రహం కామవరపుకోటలో కొలువై ఉండటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉంటారు.

# కొయ్యలగూడెం ప్రాంత అభివృద్ధిపై కోసమే నా ప్రయత్నం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**- నేవీ డిపో కావాలంటూ ఎంపీ ను కలిసిన రైతులు.**
**90 శాతం రైతులు అనుకూలంగా ఉన్నారని ఎంపీ కి తెలిపిన రైతు నేతలు.**
**- సీఎం చంద్రబాబుతో మాట్లాడి ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్న ఎంపీ.**



**-ఏలూరు, సెప్టెంబర్ 13:** ఆదివారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కొయ్యలగూడెం గ్రామ రైతులు, నేతలు కలిశారు. 90 శాతం రైతులు అనుకూలంగా ఉన్నప్పటికీ భూములు లేకపోయినా ఆందోళనలు చేస్తున్న కొద్ది మంది వలన తమ ప్రాంతం అభివృద్ధికి ఆటంకం ఏర్పడటం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నేవీ డిపో ఎట్టి పరిస్థితుల్లోనూ కొయ్యలగూడెంలోనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రైతులు ఎంపీకి విజ్ఞప్తి చేశారు.? రైతుల విజ్ఞప్తులపై స్పందించిన ఎంపీ.. గత ఎన్నికల్లో కొయ్యలగూడెం ప్రాంత ప్రజలు తనకు పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నేవీ ఆయుధ డిపో వస్తే కొయ్యలగూడెం ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందనీ, వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయనే ఉద్దేశంతో నేవీ డిపో ప్రాజెక్టు తీసుకువచ్చేందుకు తాను కృషి చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లతో మాట్లాడి నేవీ డిపో కల సాకారమయ్యేట్లు చూస్తానని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు స్పష్టం చేశారు. దీనితో పాటు గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు హోం మంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఇవే కాకుండా గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, స్మశానవాటికలు వంటి అన్ని సౌకర్యాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎంపీ స్పందన పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నాయకత్వంలో తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఎంపీ ను కలిసిన వారిలో కొయ్యలగూడెంకు చెందిన రైతులతో పాటు కూటమి పార్టీల నేతలు బొల్లిన నిర్మల కిశోర్, కారం భీమరాజు,చిటికన బాల గంగాధర్ తిలక్, కొల్లూరి రవి, బొమ్మ దుర్గ బాబు, గొల్లిశెట్టి శ్రీను, మద్దు మోహన్, జ్యేష్ట రామకృష్ణ, మల్లి శెట్టి రాంబాబు, చిరువూరి శ్రీను, గద్దె రాము, చెప్పుల అశోక్ కుమార్,చెరుకూరి గోపాలరావు, దుగ్గిరాల బోస్, గ్రామ రైతులు ఉన్నారు.?

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**వెబ్ డెవలపర్, టూ వీలర్ మెకానిక్ కోర్సుల్లో శిక్షణ -- అనంతరం ఉపాధి అవకాశాలు**



**విజయవాడ: సెప్టెంబర్ 13,2026.**
నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (ూవీఖవ్) కింద ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, రమేష్ హాస్పిటల్ ఎదురు ఉన్న స్కిల్ హబ్లో ఇంటర్మీడియేట్, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు వెబ్ డెవలపర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణను ఉపాధి కల్పన అధికారి సి.మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి, ఐటిఐ డిప్లొమా లేదా ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన అభ్యర్థులకు టూ వీలర్ మెకానిక్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు, శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల సెప్టెంబర్ 18 వ తేదీ లోపుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం వెంకట్ -- 9912137965, కిశోర్ -- 9985759304 నంబర్లను సంప్రదించాలని సూచించారు. యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత నైపుణ్య శిక్షణ పొందడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.

# రమణ స్ఫూర్తితో ఎస్పీఎం కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

■ హైకోర్టు అడ్వకేట్ ఆబిద్ హుస్సేన్ పిలుపు....



**కొమరం బీమ్ :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కామ్రేడ్ టి.ఎన్.వి. రమణ ఆశయాలను కొనసాగిస్తూ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి, ఎ ర్పూర్ పేపర్ మిల్ (ఎస్పీఎం కార్మికుల ఉద్య మాన్ని మరింత బలోపేతం చేయాలని హైకోర్టు అడ్వకేట్ ఆబిద్ హుస్సేన్ పిలుపునిచ్చారు.

స్థానిక బాలభారతి హైస్కూల్‌లో ఈరోజు జరిగిన కామ్రేడ్ టి.ఎన్.వి. రమణ నాల్గవ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**ఈ సందర్భంగా ఆబిద్ హుస్సేన్ మాట్లాడుతూ---**

**"కామ్రేడ్ రమణా...**

నువ్వు మా మధ్య లేకపోయినా, నీ మాటలు, నువ్వు అందించిన స్ఫూర్తి, చూపిన మార్గం ఎప్పటికీ మమ్మల్ని ముందుకు నడిపిస్తూనే ఉంటాయి. నీ ఆశయాల బాటలో నడిచేందుకు దారి చూపుతూనే ఉంటాయి.

నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా రమణతో కలిసి గడిపిన ప్రతి క్షణం, ప్రతి జ్ఞాపకం నిన్ననే జరిగినట్టుగా మా కళ్లముందు కదలాడుతూనే ఉంది.

విలాసవంతమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, సమాజ మార్పు కోసం, ప్రజల కోసం, పేదలు--కార్మికుల కోసం జీవితాంతం నిలబడిన రమణ జీవితం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తకు ఆదర్శం.

ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన చిరునవ్వును ఓడించలేకపోయాయి. అడుగడుగునా ఎదురైన అడ్డంకులు ఆయన నిబ్బరాన్ని జయించలేక పోయాయి.

కార్యకర్తల పట్ల ఆయనకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉండేది. కార్యకర్తలను అంటిపెట్టుకుని ఉండే వారు. వారి సామర్థ్యాలను గుర్తించి బాధ్యతలు అప్పగించేవారు. అవసరమైనప్పుడు ధైర్యం చెప్పేవారు. కొత్త కార్యకర్తల కోసం నిరంతరం అన్వేషించేవారు.

భౌతికంగా రమణ మన మధ్య లేకపోయినా, ఆయన తీర్చిదిద్దిన కార్యకర్తల్లో ఆయన ఆలోచనలు జీవిస్తూనే ఉంటాయి. ఆయనకు మనం అందించే నిజమైన నివాళి ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమేఅని,

దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న పరిస్థితులపై మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను బలహీనపరిచి యాజమాన్యాలకు అనుకూలంగా మారే ప్రమాదం ఉందని ఆబిద్ హుస్సేన్ పేర్కొన్నారు. లేబర్ కోడ్ల ప్రభావంతో కార్మికులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడకుండా కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఎస్పీఎం కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, లేబర్ కోడ్లను అడ్డం పెట్టుకుని యాజమాన్యం కోర్టును ఆశ్రయించిన పరిస్థితులు ఏర్పడ్డాయని, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఆ న్యాయపరమైన అడ్డంకులు తొలగేలా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్పీఎంలో కార్మిక సంఘాల గుర్తింపు (వెరిఫికేషన్) ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. ప్రభుత్వం, కార్మిక శాఖపై ఒత్తిడి పెంచేందుకు కార్మిక వర్గాన్ని ఐక్యపరిచి పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

"రమణ స్ఫూర్తితో కార్మిక ఐక్యతను కాపాడుతూ, ఎస్పీఎం కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాన్ని మరింత బలోపేతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి" అని ఆబిద్ హుస్సేన్ అన్నారు.

ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కుశన్ రాజన్న, ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్, షబ్బీర్ హుస్సేన్, మొగిలి వెంకటేష్, జేఏసీ నాయకులు గోగర్ల రాములు, ఓదేలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు టౌన్‌లో వెయ్యి మట్టి విగ్రహాల పంపిణీ



**పార్వతీపురం**

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ అనే ఉద్దేశంతో సాలూరు గ్రీన్ వరల్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సభ్యులు

పార్వతీపురం మన్యం జిల్లా నాగవంశం సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు తెలికాపు ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 1000 మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

పురాణాల్లో వినాయకుడు పార్వతీదేవి శరీరానికి ఉన్న మట్టి నుండి జన్మించినట్టు, మనం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో చేసిన విగ్రహాలను పూజిస్తే ఆ సంస్కృతిని అవమానించినట్లేనని తెలిపారు ఒక ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహం నీటిలో కరగడానికి 6 నెలల నుండి ఏడాది పడుతుందనీ, ఆ రంగులు, ఆ రసాయనాలు నీటిని విషంగా మారుస్తాయి. చేపలు చనిపోతాయి. అదే నీరు రేపు మన పొలాలకు, మన ఇంటికి తాగునీరుగా వస్తుంది. మట్టి గణపతి మాత్రం 2 గంటల్లో కరిగిపోయి ఆ చెరువుకు సారవంతమైన ఎరువుగా మారుతుందనీ తెలిపారు. ఈ వినాయక చవితికి ప్రతి ఇంట్లో, ప్రతి మండపంలో మట్టి గణపతినే పూజిద్దాం అని పిలుపునిచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఫెడరేషన్

## మన్యం జిల్లా అధ్యక్షుడిగా బంకురు శ్రీనివాసరావు




**సాలూరు టౌన్** ,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఫెడరేషన్ (ఏపీవీజేఎఫ్) మన్యం జిల్లా అధ్యక్షుడిగా సాలూరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బంకురు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పార్వతీపురంలోని ఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన యూనియన్ మన్యం జిల్లా మహాసభల్లో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు మహాసభలకు హాజరై జర్నలిస్టుల సమస్యలు, వృత్తిపరమైన ఇబ్బందులు, జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంఘటితంగా పరిష్కారం చూపాల్సిన అవసరాన్ని పలువురు ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మహాసభల్లో సాలూరుకు చెందిన బంకురు శ్రీనివాసరావును మన్యం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు జిల్లాలోని జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన అధ్యక్షుడిని పలువురు అభినందించారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు బంకురు శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన యూనియన్ ప్రతినిధులకు, జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని చెప్పారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, సంక్షేమ అంశాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

అలాగే జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిలో ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారం, జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం, ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, గుర్తింపు మరియు ఇతర సౌకర్యాల సాధన కోసం యూనియన్ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.

మన్యం జిల్లాలోని ప్రతి జర్నలిస్టుకు యూనియన్ అండగా నిలిచేలా కార్యాచరణ రూపొందిస్తామని, జిల్లాలోని అన్ని ప్రాంతాల జర్నలిస్టులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

జర్నలిస్టుల ఐక్యతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

బంకురు శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో సాలూరు జర్నలిస్టు వర్గాల్లో హర్షం వ్యక్తమైంది.

పలువురు జర్నలిస్టులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా రాణించి మన్యం జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# సలుగుపల్లి లో బడగ పండుగ రోజు కొంత మంది దౌర్జన్యంగా దాడి చేశారని,న్యాయం చేయాలని బెజ్జూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



■ కామటి చొప్పదండి సత్తయ్య.ఆవేదన....

■ కొమరం బీమ్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స......

**కొమరంబీమ్ ఆసిఫాబాద్** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం లోని ఉట్స్ సారంగపల్లి జీపీలో విధులు నిర్వహిస్తున్న చొప్పదండి సత్తయ్య కామటిని,నాకు ఇద్దరు భార్యలు, భాగ్య, లక్ష్మి, 6గురు పిల్లలున్నారని తెలిపారు.బడగపండుగ రోజు అర్కగూడ గ్రామానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో సలుగుపల్లి,గ్రామ బ్రిడ్జి బోర్డు వద్ద నన్ను అడ్డగించి కొంతమంది అనవసరంగా, అన్యాయంగా ఇష్టమచ్చినట్టు నాపై దాడి చేశారని, శరీరం అంత ఉబ్బి తీవ్ర ఇబ్బందులో ఉన్నానని, ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని తెలిపారు. ఇట్టి విషయము పైబెజ్జూర్ పోలీస్ స్టేషన్లోనాపై దాడి చేసిన వారిపై చర్యలుతీసుకోవాలని పిర్యాదు చేశానని తెలిపారు.న్యాయం చేయాలనిఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# నర్సాపూర్ (జి)మండల కాంగ్రెస్ కమిటీ

## విస్తృతస్థాయి సమావేశం



**నిర్మల్ జిల్లా :** నర్సాపూర్ (జి) మండల పరిధిలోని భామ్ని గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. ఇటీవల ఎన్నుకోబడిన మండల నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మోతిలాల్ పటేల్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భామ్ని మరియు చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం పై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండాలని మోతిలాల్ పటేల్ దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణే లక్ష్యంగా సాగిన ఈ సమావేశం విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకుంది. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ర్యాపిడో బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..యువతి మృతి

హైదరాబాద్‌లో ర్యాపిడో బైక్‌పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని హేమదుర్గ(26) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన శ్రీనగర్ కాలనీలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. హేమదుర్గ సెల్‌ఫోన్ రిపేర్ చేయించుకునేందుకు ర్యాపిడో పై వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పంజగుట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. లైవ్ క్యామ్ ఫుటేజ్..!

హైదరాబాద్‌లో ర్యాపిడో బైక్‌పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని 26 ఏళ్ల హేమదుర్గ అనే యువతి అక్కడికక్కడే మృతిసెల్‌ఫోన్ రిపేర్ చేయించుకునేందుకు ర్యాపిడో పై వెళ్తుండగా శ్రీనగర్ కాలనీలో ఈ ప్రమాదం

బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన

## బిజెపి కార్యకర్తలు కోలగట్ల గోపి

**పార్వతీపురం**

భక్తితో వినాయకుడిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుకుందాం అనే ఉద్దేశంతో సా లూరు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, గ్రీన్ వరల్డ్ సేవా సంస్థ ముఖ్య సభ్యులు, బిజెపి కార్యకర్త కోలగట్ల గోపి ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో సుమారు 200 మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయించి, స్వయంగా తోపుడు బండి పై పురవీధులలో సంచరిస్తూ మట్టి వినాయక ప్రతిమలు ప్రజలకు అందించారు. సమాజ సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు కలిగిన కోలగట్ల గోపాలరావు వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం తనకు ఎంతో సంతృప్తి,




ఆనందాన్ని అందించినట్టు తెలిపారు. జై బోలో గణేష్ మహరాజ్ కి జై!

# కోడి పందేలపై పోలీసుల దాడి

■ పది మంది కోడి పందెలా రాయుల్లా అరెస్ట్.......

**కొమరం బీమ్**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా 2026సెప్టెంబర్ 13న బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామ శివారులోని సమ్మక్క సారలమ్మ గుడి పక్కన కోడి పందేలు నిర్వహిస్తున్నారనే,ముందస్తు విశ్వసనీయ సమాచారం మేరకు కౌతాల సి ఐ సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్-1787 ఎస్.సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్-2264, జె. ఉమేష్ మరియు కానిస్టేబుల్ మహేందర్ లు కలిసి దాడి నిర్వహించారు.ఈ సందర్భంగా కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి కోడి పందేలు నిర్వహిస్తూ, నగదు పందేలు కాస్తున్న పది మంది వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 3 కోళ్లు, 3 కత్తులు మరియు రూ.500 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోడి పందేలు, జూదం, ఇతర చట్టవిరుద్ధ




కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని,ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,పోలీసులు హెచ్చరించారు.

ప్రజలు కూడా ఇలాంటి కార్య కలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# మట్టంపల్లి మండల నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు

## కాంపాటి సందీప్ మాదిగకు ఘన సన్మానం



**మట్టంపల్లి,:** సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కాంపాటి సందీప్ మాదిగను రఘునాధపాలెం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా రఘునాధపాలెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో నూతన అధ్యక్షులు కాంపాటి సందీప్ మాదిగ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ జాతి సర్వతోముఖాభివృద్ధికే తన జీవితాన్ని అంకితం చేస్తానని, జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చే ప్రతీ పోరాటంలోనూ, కార్యక్రమం లోనూ ముందుండి నడుస్తానని, కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు, యువకులు మరియు తదితర గ్రామ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు బిడ్డల సరికొత్త చరిత్ర

# ఒకే ఇంట్లో ఎంబీబీఎస్, ఎన్ఐటి సీట్లు

- పడంపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన అన్నాచెల్లెళ్లు
- వైద్య విద్యలో సాయి విష్ణు.. ఇంజినీరింగ్‌లో ప్రతీక ప్రతిభ





**జుక్కల్:** మట్టిని నమ్ము కున్న ఆ రైతు కుటుంబంలో పట్టుదల వికసిం చింది. గ్రామీణ నేపథ్యం అడ్డంకి కాదని నిరూ పిస్తూ ఒకే ఇంట్లోని ఇద్దరు బిడ్డలు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబ రిచి ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించారు.

జుక్కల్ మండలం పడంపల్లి గ్రామానికి చెందిన రైతు దంపతులు పావుడే సరస్వతి--గంగాధర్‌ల కుమారుడు పావుడే వెంకట సాయి విష్ణు ఎంబీబీఎస్ సీటు సాధించగా, కుమార్తె పావుడే ప్రతీక ఎన్ఐటీ శ్రీనగర్‌లో ఇంజినీరింగ్ సీటు దక్కించుకుంది. ప్రాథమిక విద్యను మద్నూర్ కార్మెల్ హైస్కూల్‌లో పూర్తి చేసిన వీరిద్దరూ, హైదరాబాద్‌లో శిక్షణ పొంది జాతీయ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యారు. మేనమామ శ్రీనివాస్ పటేల్ స్ఫూర్తితో డాక్టర్ కావాలనే లక్ష్యంతో శ్రమించిన సాయి విష్ణు, నీట్‌లో 475 మార్కులు సాధించి మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. అన్నను ఆదర్శంగా తీసుకున్న చెల్లెలు ప్రతీక, జేఈఈ మెయిన్స్‌లో 95 శాతం మార్కులతో సత్తా చాటి ఎన్ఐటీ శ్రీనగర్‌లో ఈసీఈ బ్రాంచ్‌లో ప్రవేశం పొందింది.

మారుమూల పల్లె నుంచి ఒకేసారి వైద్య, సాంకేతిక రంగాల్లో ఉన్నత విద్యకు ఎంపికైన ఈ రైతు బిడ్డలను పడంపల్లి, ఆవల్‌గావ్ గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందించడమే తన లక్ష్యమని సాయి విష్ణు, ఉన్నత విద్యతో దేశ సేవలో పాలుపంచుకుంటానని ప్రతీక పేర్కొన్నారు.

రైతు బిడ్డల ఈ అరుదైన విజయం స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

## కొత్త ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ



**మద్నూర్,** మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఆదివారం రోజున కొత్త ఓటర్ల కోసం దరఖాస్తుల స్వీకరణ శిబిరాన్ని నిర్వహి ంచారు.

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల నుంచి కొత్త ఓటరు నమోదుతో పాటు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా నాలుగు విడతలుగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఎల్వోలు సత్యం, దినకర్, స్వామి, రంజిత్, బాబు, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## కోదాడ మెగా జాబ్‌మేళా ఏర్పాట్ల పరిశీలన



**కోదాడ:** :ఈ నెల 19న కోదాడ లోని సీసీ రెడ్డి విద్యాలయ ప్రాంగణంలో నిర్వ హించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా ఉన్నతాధికారులు ఆదివారం పరిశీలించారు. జాబ్‌మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జాబ్‌మేళా నిర్వహించే ప్రాంగణం, వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాలు, భోజన వసతి ఏర్పాట్లు, తాగు నీరు, టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలనలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నర్సింహ, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సైలు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంఆర్ఓ కిరణ్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సైదులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పొత్కపల్లి ఎస్సై ఓదెల మండల ప్రజలకు విజ్ఞప్తి




**ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గణేష్ మండపాల నిర్వహణ నిమజ్జ నంలో పాటించాల్సిన నియమావళి,గణేష్ నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండప నిర్వాహ కులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాటిం చాల్సిన ముఖ్యమైన నిబంధనలను రామగుం డం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జారీ చేయడమైనది.

**మండపం ఏర్పాటు, నిర్వహణ నియమాలు:**

**అనుమతులు,స్థలం:** అనుమతి పొందిన స్థలంలోనే మండపం ఏర్పాటు చేయాలి. ప్రార్థనా మందిరాలకు ఆనుకుని గానీ, వివాదాస్పద స్థలాల్లో గానీ, రహదారులకు అడ్డంగా గానీ మండపాలు వేయరాదు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొత్కపల్లి పోలీసులకు ముందస్తు సమాచారం అందించాలి.

**విద్యుత్ ప్రమాదాల నివారణ:** అనధికారిక విద్యుత్ అతుకులు లేకుండా నాణ్యమైన వైర్లతో కనెక్షన్ పొంది, సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేయాలి.

**అగ్నిమాపక భద్రత:** అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి మండపం వద్ద నీటితో నిండిన డ్రమ్, 3 బ్యాగుల ఇసుక తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలి.

**రక్షణ, పర్యవేక్షణ:** మండపం వద్ద 24/7 కనీసం ఇద్దరు నిర్వాహకులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలి. మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

**నిషేధిత చర్యలు:** మండపం వద్ద మద్యం సేవించడం, పేకాట, పందాలు వేయడం లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం. మండపం వద్ద నిర్వహించే అన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 10:00 గంటలలోపు ముగించాలి.

**పరిశుభ్రత:** అన్నదానం లేదా ప్రసాద వితరణ అనంతరం చెత్తను వెంటనే తొలగించేలా స్థానిక మున్సిపల్/గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించాలి.

**నిమజ్జనం రోజు పాటించవలసిన నియమాలు:**

**డీజే వినియోగంపై నిషేధం:** సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఉత్సవాల్లో గానీ, నిమజ్జన శోభాయాత్రలో గానీ డీజే సౌండ్ సిస్టమ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవు.

**సమయపాలన:** నిమజ్జనం రోజున మధ్యాహ్నం 2:00 గంటల కు వాహనాన్ని సిద్ధం చేసుకుని, సాయంత్రం 4:00 గంటల వరకు మండపం నుంచి బయలుదేరి ప్రశాంతంగా నిమజ్జన ప్రాంతానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలి.

**శోభాయాత్ర భద్రత:** విగ్రహం తరలించే వాహనాలపై చిన్న పిల్లలను ఎక్కించరాదు. మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించిన వారిని శోభాయాత్రలో పాల్గొనకుండా చూడాలి.

**సామాజిక సామరస్యం:** ఇతర మతాల ప్రార్థనా మందిరాల వద్ద వివాదాస్పద వ్యాఖ్యలు, పాటలు, నృత్యాలు చేయరాదు. రంగులు చల్లరాదు.

**నిమజ్జన ప్రదేశం:** పోలీసులు సూచించిన 'హ' పద్ధతి ప్రకారం, మైక్ ద్వారా చేసే సూచనలను పాటిస్తూ క్రేన్ల వద్ద విగ్రహాలను క్రమపద్ధతిలో సురక్షితంగా నిమజ్జనం చేయాలి.

భక్తి, భద్రత,క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసి, పొత్కపల్లి పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాల్సిందిగా, పోత్కపల్లి ఎస్సై సనత్ కుమార్ విజ్ఞప్తి చేయడమైనది.

పొత్కపల్లి పోలీస్ స్టేషన్,

# 69 అడుగులతో ముస్తాబైన ఖైరతాబాద్ గణపతి



**ఖైరతాబాద్** ప్రతి ఏడాది ప్రత్యేక ఆకృతులు భారీ విగ్రహాలతో భక్తులను ఆకట్టుకునే ఖైరతాబాద్ గణేష్ మండపంలో ఈసారి కూడా ప్రత్యేక ఆకర్షణంగా నిలవను న్నాడు.ఈ భారీ విగ్రహ నిర్మాణ పనులు పూర్తి కావడంతో గణేష్ భక్తుల్లో సందడి నెలకుంది.

ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా ప్రముఖ శిల్పి చిన్న స్వామి రాజేందర్, నేతృత్వంలో 69 అడుగుల ఎత్తులో ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం సిద్ధమైంది. నగరం నలుమూలల నుంచి భక్తులు భారీ విగ్రహాన్ని దర్శించుకునేందుకు తరలిరాను న్నారు.

వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు ప్రత్యేక ట్రాఫిక్ నిబంధనలు విధించారు.

## దేవిదాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



**మద్నూర్:** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు దేవిదాస్ మాతృమూర్తి శుక్రవారం రోజు న అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే దేవిదాస్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు.

మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కృష్ణ పటేల్, కంచిన్ హన్మండ్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## 7వ రోజుకు చేరిన సమీకృతగురుకుల పాఠశాల సాధన దీక్షకు గ్రామస్తులు, యువకులు,ఆయా పార్టీల వారు మద్దతు




- నేడు చలో కాగజ్ నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసి వినతి పత్రం అందజేయుటకు నిర్ణయం....
- ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించాలి

**పెంచికల్ పేట్ :**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా మండలం కేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాల నిర్మించాలని,

సమీకృత గురుకుల పాఠశాల సాధన జేఏసీ కన్వీనర్ ఎలగందుల తిరుపతి, తెలిగె రమేష్, పుల్గం దామాజీ, ఆల్ తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ సుంపుటం సాయికిరణ్ నిర్వహిస్తున్న ఈ సాధన దీక్షకు 7వ రోజు ఆదివారం రోజున పెంచికల్ పేట్ మండల కేంద్రంలోనే సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి అవసరమైన 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సంబంధిత శాఖ అధికారులు వెంటనే గుర్తించి కెటాయించాలని, ఈ విషయంలో స్థానిక ఏ మ్మెల్యే , ఏమ్మెల్సీ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య చిక్కుముడి విప్పి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భక్తు రామ్ చందర్, శేక్ ఉస్మాన్, ఉప సర్పంచ్ టాకిరే అనిల్, కాంగ్రెస్ మండల నాయకులు లోన్కరి రమేష్, అల్లూరి రాజు, బిజెపి మండల అధ్యకులు కుకిడే రాజేశ్వర్, నాయకులు గణపురం నాగేష్, జునగరి మదుకర్, చప్పిడే సత్యనారాయణ, డొకే నారాయణ, పాగిడి అనంత్ రావ్, బండి ప్రభాకర్, తెలిగే రాజన్న, బి ఆర్ ఎస్ నాయకులు చౌదరి తిరుపతి, తెలిగే సత్యనారాయణ, మండల సాధన సమితి కన్వీనర్ బిట్టి శ్రీనివాస్, పోట్టే నరేష్, ఎల్కరి లచ్చన్న, తోట రాజ్ కుమార్, వివిధ గ్రామాల యువత, ప్రజలు పాల్గొన్నారు .

**చలో కాగజ్ నగర్**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎల్కపల్లి శివారులోని 61 సర్వే నెంబర్ లో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి, సమీకృత గురుకుల పాఠశాల నిర్మించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, ప్రజలు కలిసి స్థానికఏమ్మెల్యే , ఏమ్మెల్సీని కలవడానికి నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

# మేరు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కోదాడ:** కోదాడ పట్టణంలో మేరు సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. సంఘం పెద్దలు, సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఏపూరి గణేష్, ఉపాధ్యక్షుడిగా మునగల మణికంఠ, ప్రధాన కార్యదర్శిగా మల్లేల అంజనేయులు, సహాయ కార్యదర్శిగా వెన్ను మురళి, కోశాధికారిగా వెన్ను సత్యనారాయణ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఏపూరి గణేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..

తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేరు సంఘం అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# నేడు ప్రజావాణి బంద్

- బెజ్జూర్ నోడల్ అధికారి -ప్రవీణ్ కుమార్



**కొమురంభీమ్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం శ్రీ గణేష్ చతుర్థి ప్రభుత్వ సెలవు ఉన్నందున తిరిగి 2026 సెప్టెంబర్ 21న నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని మండల ప్రజలు గమనించగలరని ఒక ప్రకటనలో బెజ్జూర్ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ ఎంపీడిఓ తెలిపారు.

# కాశీని కాపాడే 56 మంది వినాయకులు- ఈ ఆలయాల వెనుక ఉన్న రహస్యం ఏంటో తెలుసా?

ఏ శుభకార్యం ప్రారంభించినా, ఎలాంటి పూజ చేసినా మొదటగా వినాయకుడిని పూజించడం మన సంప్రదాయం. గణపతిని స్మరిస్తే తలపెట్టిన కార్యంలో ఎలాంటి విఘ్నాలు ఎదురుకావు అనే విశ్వాసం భక్తులలో ప్రబలంగా ఉంది. అంతేకాదు వినాయకుడు జ్ఞాన ప్రదాత. బుద్ధికి, జ్ఞానానికి, విజ్ఞానానికి ప్రతీక. మహాభారతాన్ని వ్యాసుడు చెప్తుంటే, అత్యంత వేగంగా తన దంతం విరిచి మరీ మహాకావ్యంగా రాసిన ధీశాలి గణపతి. అలాంటి గణపతికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఆలయాలు కలవు. ముఖ్యంగా దక్షిణ భారతంలో గణపతిని విశేషంగా ఆరాధిస్తారు. గణపతి ప్రార్థిస్తే ఇష్టకామ్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.



### గణపతి మూల మంత్రం

జీవితంలో ఎన్నో సమస్యలు ఎదురైనప్పుడు, మనసారా "ఓం గం గణపతయే నమః" అని స్వామివారిని స్మరించుకుంటే మనలో ఒక నమ్మకం, ఒక ధైర్యం కలుగుతుంది. ఈ నేపథ్యంలో కర్ణాటకలోని అతి ప్రాచీనమైన ఓ గణపతి క్షేత్రం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఘంటే గణపతి దేవాలయం

కర్ణాటక రాష్ట్రంలో వెలసిన ప్రముఖ వినాయక దేవాలయాలలో ఘంటే గణపతి దేవాలయం కూడా ఒకటి. కర్ణాటకలోని గోకర్ణ నుంచి దండేలి వెళ్లే మార్గంలో, దట్టమైన అడవుల మధ్య వెలసి ఉన్న గంట గణపతి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోంది.

### అభీష్టసిద్ధి కలిగించే ఘంటే గణపతి

ప్రకృతి అందాల నడుమ కొలువైన ఈ గణపతిని దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేస్తుంటారు. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజిస్తారు. మంచి మనసుతో, నమ్మకంతో గణపతిని ప్రార్థిస్తే కోరుకున్న కోరికలు తప్పకుండా నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

### మనసులోని బాధలు వినే గణపతి

మన మనసులోని బాధను చెప్పుకోవడానికి సాటి మనిషి లేకపోయినా, గణపతికి చెప్పుకుంటే చాలు. అందుకే ఘంటే గణపతి ఆలయాన్ని సందర్శించి మన కష్టాన్ని చెప్పుకుంటే చాలు ఆ గణపతి కరుణతో అనుగ్రహిస్తాడని నమ్మకం. అంతేకాదు మన కన్నీటిని అర్థం చేసుకునే తండ్రిలా, మన కష్టాలను తొలగించే తల్లిలా, విఘ్నేశ్వరుడు మన వెంట ఉంటాడని భక్తుల విశ్వాసం.

### ఘంటే గణపతి ఆలయం ఎక్కడుంది?

కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా, ఎల్లపూర్ సమీపంలోని చందగులి గ్రామంలో శ్రీ ఘంటే గణపతి ఆలయం కొలువై ఉంది.

### పేరు వెనుక రహస్యం

కన్నడ భాషలో 'ఘంటే' అనగా గంట అని అర్థం. భక్తులు తమ మనసులో కోరుకున్న కోరికలు నెరవేరిన తర్వాత, స్వామి వారికి ఇక్కడ గంటలను కానుకగా సమర్పిస్తారు. జాగృత క్షేత్రం ఈ ఆలయంలో లక్షలాది గంటలు వేలాడదీసి ఉంటాయి. భక్తులు గంట మోగిస్తూ గణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఇది చాలా శక్తివంతమైన జాగృత క్షేత్రంగా భక్తులు భావిస్తారు.

### ఆలయ విశేషాలు

గర్భాలయంలో గణపతి మూర్తి రమ్యంగా దర్శనమిస్తుంది. ఆలయం గోడలపైన, పైకప్పు మీద చెక్కతో తయారైన కళాకృతులు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటాయి. దట్టమైన అడవులు, పచ్చని ప్రకృతి మధ్య ప్రశాంతమైన వాతావరణంలో వెలసి ఉన్న ఈ క్షేత్రాన్ని దర్శించడం మరపురాని ఆధ్యాత్మిక అనుభూతి. ప్రశాంతతకు మారుపేరైన ఈ క్షేత్రంలో భక్తులు కొంతసేపు ధ్యానం చేసుకుంటారు.

### పూజోత్సవాలు

గంట గణపతి ఆలయంలో ప్రతిరోజు జరిగే నిత్య పూజలతో పాటు ప్రతి బుధవారం, ఆదివారం స్వామివారికి అభిషేకం జరుగుతుంది. అలాగే ప్రతి మాసంలో బహుళ పక్షంలో వచ్చే సంకటహర చతుర్థి రోజు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు విశేషంగా జరుగుతాయి. ఇక గణేష్ నవరాత్రులు ఇక్కడ వైభవంగా జరుగుతాయి.

### గంటల సమర్పణ

ఈ ఆలయంలో గణపతిని దర్శించి మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని విశ్వాసం. అనుకున్న పనులు పూర్తయ్యాక భక్తులు గణపతికి గంట సమర్పించి తమ మొక్కును తీర్చుకుంటారు. ఇలా భక్తులు సమర్పించిన అనేక గంటలు ఆలయ ప్రాంగణంలో దర్శనమిస్తాయి. మనం కూడా మన జీవితంలో విఘ్నాలు తొలగించి, కోరిన కార్యాలు నెరవేర్చి, సుఖశాంతులు చేకూరాలని ఘంటే గణపతిని ప్రార్థిద్దాం.

### ఓం గం గణపతయే నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వాహనదారులకు మారుతి సుజుకి బిగ్ షాక్: మళ్లీ పెరగనున్న కార్ల ధరలు- వివరాలు ఇవే!




దేశీయ కార్ల తయారీ రంగంలో తిరుగులేని ఆధిపత్యంతో కొనసాగుతున్న మారుతి సుజుకి ఇండియా (మీుతీబ్ఱ నాబఓబఎఱ ×అఎఱఖ) వాహనదారులకు మరోసారి గట్టి షాక్ ఇచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కారణంగా తన కొన్ని మోడళ్ల ధరలను పెంచుతున్నట్లు సంస్థ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ తాజా నిర్ణయం ప్రకారం ఎంపిక చేసిన కార్ల మోడళ్లపై గరిష్ఠంగా రూ. 20,000 వరకు పెంపు ఉంటుంది. ఈ సవరించిన ధరలు ఈ నెల (సెప్టెంబర్ 2026) నుంచే అమలులోకి రానున్నట్లు మారుతి సుజుకి స్పష్టం చేసింది.గడిచిన మే నెల నుంచి కంపెనీ ధరలను పెంచడం ఇది మూడోసారి కావడం గమనార్హం. దీనికి ముందు ప్రకటించిన రెండు ధరల పెంపుదలలు కంపెనీ పోర్ట్‌ఫోలియోలోని దాదాపు అన్ని మోడళ్లకు వర్తించగా, ఈసారి మాత్రం కేవలం ఎంపిక చేసిన మోడళ్లపైనే భారాన్ని మోపారు. ఈ మేరకు మారుతి సుజుకి ఇండియా ఒక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పూర్తి వివరాలను వెల్లడించింది."కార్ల తయారీకి అవసరమయ్యే ముడిసరుకుల వ్యయాలు (ఇన్‌పుట్ కాస్ట్స్) నిభారాన్ని మోపారు. ఈ మేరకు మారుతి సుజుకి రంతరాయంగా, విపరీ తంగా పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ. 20,000 వరకు పెంచాలని నిర్ణయించాము. ఈ నూతన ధరలు సెప్టెంబర్ 2026 నుంచి తక్షణమే అమల్లోకి వస్తాయి" అని మారుతి సుజుకి తన నివేదికలో పేర్కొంది. గత కొన్ని నెలలుగా పెరుగుతున్న వ్యయాల ప్రభావాన్ని వినియోగదారులపై పడకుండా చూసేందుకు కంపెనీ అంతర్గతంగా అనేక రకాల వ్యయ నియంత్రణ చర్యలను చేపట్టినట్లు తెలిపింది. అయినప్పటికీ, మార్కెట్లో ద్రవ్యోల్బణ భారం రికార్డు స్థాయికి చేరడం, ప్రతికూల వ్యయ వాతావరణం సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుండటంతో కంపెనీకి వేరే ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని వివరించింది. ముడిసరుకుల ధరల భారాన్ని పూర్తిగా భరించడం సంస్థకు సాధ్యం కాకపోవడం వల్లే, అందులో కొంత భాగాన్ని మార్కెట్‌కు అంటే వినియోగదారులకు బదిలీ చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని కంపెనీ యాజమాన్యం వివరించింది. అయితే, ఈ భారం కస్టమర్లపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చూసేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నామని మారుతి సుజుకి అదనంగా జోడించింది. ఆటోమొబైల్ రంగంలో స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్ వంటి కీలక ముడిపదార్థాల ధరలు పెరగడం వల్ల కార్ల తయారీ వ్యయం గణనీయంగా పెరిగింది. పండుగల సీజన్ తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి కొనుగోలుదారులపై అదనపు ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. అయినప్పటికీ కంపెనీ తన మార్కెట్ వాటాను కాపాడుకుంటూనే, నాణ్యమైన ు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది.

# 'ముడతలు, నల్లటి వలయాల'తో ఇబ్బంది పడుతున్నారా? - ఈ నేచురల్ టిప్స్ ట్రై చేయండి!



: ఈ రోజుల్లో ఒత్తిడి, కాలుష్యం కారణంగా చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే, ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ వాడడమే కాకుండా, మన దైనందిన జీవితంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా చర్మాన్ని సహజంగా మెరిపించుకోవచ్చు. రోజ్? వాటర్, తేనె, బాదం నూనె చర్మ సంరక్షణకు తోడ్పడతాయి. రోజ్? వాటర్ చర్మానికి తాజాదనాన్ని, ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే, తేనె, బాదం నూనె చర్మంలోని తేమను నిలిపి ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చర్మ సంరక్షణలో ఎలా సహాయపడతాయి : తేనె సహజమైన హ్యూమెక్టెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలో తేమను నిలిపి ఉంచడానికి, చర్మం మరింత మృదువుగా కనిపించడానికి సహా యపడుతు ంది. బాదం నూనె ఎమోలియెంట్‌గా పనిచేస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. అలాగే రోజ్ వాటర్ చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఈ ప్రయోజనాలు చర్మం మొత్తం రూపాన్ని తాత్కాలికంగా మెరుగుపం చవచ్చు.ఎలా ఉపయోగించాలి : రోజ్?వాటర్, బాదం, తేనె పదార్థాలను కొద్ది పరిమాణంలో తీసుకుని బాగా మిక్స్ చేసి, శుభ్రమైన చర్మంపై పల్చటి పొరలా అప్లై చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసేటప్పుడు కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత, చల్లటి నీటితో మెల్లగా కడిగేసుకోవాలి. ముఖ్యంగా, దీనిని అప్లై చేసేటప్పుడు లేదా తొలగించేట ప్పుడు కళ్ల కింద ఉండే సున్నితమైన చర్మాన్ని ఎప్పుడూ గట్టిగా రుద్దకూడదు.బరువు తగ్గినప్పుడు శరీరంలోని కొవ్వు ఏమవ ుతుంది? – తెలిస్తే ఆశ్చర్యపోతారు!ఎల్లప్పుడూ ప్యాచ్ టెస్ట్ చేసుకోండి : ఈ మిశ్రమాన్ని ముఖంపై ఉపయోగించే ముందు, చేతి లోపలి భాగంలో లేదా చెవి వెనుక భాగంలో ప్యాచ్? టెస్ట్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. దురద, మంట, ఎరుపు లేదా వాపు వంటి సమస్యలు ఏవైనా వస్తున్నాయేమో కాసేపు గమనించాలం టున్నారు. ఒకవేళ చర్మంపై ఎలాంటి మంట లేదా అసౌకర్యం కలిగినా, ముఖ్యంగా సెన్సిటివ్ చర్మం ఉన్నా లేదా అలర్జీలు వచ్చే అవకాశం ఉన్నా వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.నల్లటి వలయాలు, ముడతలను తొలగిస్తుందా? : కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలను బాదం, తేనె, రోజ్? వాటర్? మిశ్రమం శాశ్వతంగా నయం చేయగలదని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఈ మిశ్రమం చర్మానికి కేవలం తాత్కాలికంగా తేమను మాత్రమే అందిస్తుందంటున్నారు నిపుణులు. నల్లటి వలయాల వెనుక జన్యుపరమైన లోపాలు, అలర్జీలు, వయసు పైబడటం, నిద్రలేమి వంటి అనేక అంతర్గత కారణాలు ఉంటాయి. కాబట్టి, కేవలం పైపూతలతోనే ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కాదంటున్నారు నిపుణులు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ప్రశాంతంగా నిద్రపోవడం, శరీరానికి తగినంత నీరు, సమతుల్య ఆహారం, ప్రతిరోజూ సన్ ?స్క్రీన్ రాసుకోవడం లాంటివి చేయా లంటున్నారు నిపుణులు. చర్మాన్ని ఎక్కువగా తాకడం లేదా గట్టిగా రుద్దడం లాంటివి చేయవద్దని చెబుతున్నారు. కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలు, మొటిమలు లేదా చర్మంపై నల్లటి మచ్చలు తగ్గకుండా ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించడం

# వినాయక చవితి 2026- గణపతి ప్రతిష్ఠాపనకు సుముహూర్తాలు ఇవే!



దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఒక్కటిగా సమైక్యంగా జరుపుకునే పండుగ వినాయక చవితి! ఈ ఏడాది వినాయక చవితి తేదీలో గందరగోళం? తిథి ద్వయం వల్ల పండుగ ఏ రోజు జరుపుకోవాలని విషయంపై స్పష్టత ఇస్తున్న పండితులు!

తిథి విషయంలో గందరగోళం!

తెలుగు పంచాంగం ప్రకారం పర్వదినాల మాసం భాద్రపద మాసంలో శుద్ధ చవితి రోజున వినాయక చవితి జరుపుకోవడం సంప్రదాయం. అయితే ఈ సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రెండు రోజుల్లో ఏర్పడనుండడంతో వినాయక చవితి జరుపుకునే విషయంలో కొంత గందరగోళం నెలకొంది. ఇదే అంశంపై పండితులు ఏమంటున్నారు? అసలు వినాయక చవితి ఎప్పుడు జరుపుకోవాలి? అనే విషయం గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### వినాయక చవితి ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 14, సోమవారం ఉదయం 7:10 నిమిషాల వరకు భాద్రపద శుద్ధ తదియ తిథి నెలకొని ఉంది. 7:11 నిమిషాల నుంచి భాద్రపద శుద్ధ చవితి తిథి ప్రవేశిస్తోంది. అయితే పండుగ జరుపుకోవాలంటే సూర్యోదయంతో తిథి ఉండాలి అనే నియమాన్ని అనుసరిస్తే వినాయక చవితి పండుగను సెప్టెంబర్ 14, సోమవారం కాకుండా సెప్టెంబర్ 15, మంగళవారం జరుపుకోవాలి. ఈ విధంగా పండుగ తిథి 14, 15 తేదీల్లో, రెండు రోజుల్లోనూ వ్యాపించి ఉండటంతో భక్తుల్లో సందిగ్ధత ఏర్పడింది.

పండితులు ఏమంటున్నారు?

శాస్త్ర నియమాల ప్రకారం వినాయక చవితి నిర్ణయానికి సంబంధించి పండితులు ముఖ్యమైన విషయాలను కూలంకుషంగా పరిశీలించిన పిదప తమ నిర్ణయాన్ని ఈ విధంగా వివరించారు.

మధ్యాహ్న వ్యాప్తి ముఖ్యం

వినాయకుడు భాద్రపద చతుర్థి నాడు మధ్యాహ్న సమయంలో జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. కాబట్టి చవితి తిథి ఏ రోజు మధ్యాహ్నం వేళలో ఉంటుందో, ఆ రోజే పండుగను జరుపుకోవాలని పురాణాలు చెబుతున్నాయి.

### సెప్టెంబర్ 14 నే పండుగ

సెప్టెంబర్ 14, సోమవారం మధ్యాహ్నం అంతా చవితి తిథి పూర్తిగా అందుబాటులో ఉంది. కానీ సెప్టెంబర్ 15 మంగళవారం ఉదయం 7:44 గంటలకే తిథి ముగిసిపోతుంది. కాబట్టి సెప్టెంబర్ 14నే పండుగను, విగ్రహ ప్రతిష్ఠాపనను నిర్వహించాలని పండితులు నిర్ణయించారు.

### గణపతి ప్రతిష్ఠాపనకు సుముహూర్తాలు ఇవే!

వినాయక చవితి రోజున అంటే సెప్టెంబర్ 14 సోమవారం నాడు గణేష్ చతుర్థి పూజ ప్రారంభించేందుకు, విగ్రహ ప్రతిష్ఠాపనకు వివరించిన శుభ సమయాలు ఇలా ఉన్నాయి.

**అభిజిత్ ముహూర్తం :** సోమవారం మధ్యాహ్నం 12:09 గంటల నుంచి మధ్యాహ్నం 12:58 గంటల వరకు శుభప్రదం

వినాయకుడి ఆరాధనకు శుభ సమయం: ఉదయం 11:05 గంటల నుంచి మధ్యాహ్నం 1:35 గంటల వరకు వినాయకుని పూజించడానికి ఆరాధించడానికి అత్యంత శుభకరమైన సమయమని పండితులు చెబుతున్నారు.

ఈ సమయంలో వినాయకుడి భక్తులు బొజ్జ గణపయ్యను ఆరాధించడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు వివరిస్తున్నారు.

### అరుదైన యోగాలు:

జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ఈసారి గణేష్ చతుర్థి రోజున అనేక శుభ యోగాలు ఏర్పడనున్నాయి. ఈ పవిత్రమైన రోజున బ్రహ్మ యోగం, ఇంద్ర యోగాలు ఏర్పడనున్నాయి. దీంతో పాటు చిత్రా నక్షత్రం మధ్యాహ్నం 1:55 గంటల వరకు ఉంటుంది. ఆ తర్వాత స్వాతి నక్షత్రం ప్రారంభమవుతుంది. ఈ రోజంతా బ్రహ్మ యోగం, ఇంద్ర యోగాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇంద్ర యోగం ప్రభావం మరుసటి రోజు అంటే అంటే సెప్టెంబర్ 15వ తేదీ మధ్యాహ్నం 12:19 గంటల వరకు ఉంటుంది. ఈ యోగాల వలన ఈసారి వినాయక చవితి అందరికీ శుభ ఫలితాలను ఇస్తుందని పండితులు చెబుతున్నారు.

### మినహాయింపు

ఏదైనా అనివార్య కారణాల వల్ల లేదా స్థానిక ఆచారాల రీత్యా సోమవారం పూజ చేసుకోలేని వారు, సెప్టెంబర్ 15, మంగళవారం ఉదయం 7:44 గంటలలోపు చవితి తిథి

# స్పోర్ట్స్ , బిజినెస్ న్యూస్

## ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. కెప్టెన్‌గా సిరాజ్‌కి ప్రమోషన్.




భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను 2026-27 రంజీ ట్రోఫీ సీజన్‌కు హైదరాబాద్ జట్టు కెప్టెన్‌గా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నియమించింది. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టు తన తొలి మ్యాచ్‌ను త్రిపురతో తలపడనుంది.హైదరాబాద్ జట్టు ఎలైట్ గ్రూప్ బిలో ఉంది. ఈ గ్రూప్‌లో సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అస్సాం, త్రిపుర వంటి బలమైన జట్లు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయాడు. గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతను, అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో మాత్రమే బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి కేవలం నాలుగు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు.రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్ అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని వివరించాడు. అయితే, దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో తిరిగి లయ అందుకున్న సిరాజ్, దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు.జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాల్ ఉంది. నాయకత్వంతో పాటు బంతితోను సత్తా చాటేందుకు ఈ రంజీ సీజన్ అతనికి మంచి అవకాశాన్ని అందించనుంది.

## రూ.1 లక్ష ఎక్స్‌ట్రా పేమెంట్‌తో హోమ్ లోన్ టెన్షన్ కట్.. 30 ఏళ్ల లోన్ 11 ఏళ్లకే పూర్తి!



గృహ రుణ జువీ×లు దీర్ఘకాలికంగా ఉంటాయి. ముఖ్యంగా 20 లేదా 30 సంవత్సరాల కాలపరిమితి ఉన్న రుణాలపై గణనీయమైన మొత్తంలో వడ్డీ ఖర్చవుతుంది. అయితే, మీరు ప్రతి సంవత్సరం రుణంలో అదనంగా రూ.1 లక్ష జమ చేస్తే జువీ×తో పాటు రుణ కాలపరిమితిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. దీనిని 8.5% వార్షిక వడ్డీ రేటును ఉపయోగించి లెక్కిస్తే.. ఈ అదనపు రూ.1 లక్షను ప్రతి సంవత్సరం చివరిలో చెల్లించాలి. ఈఎంఐని తగ్గించడానికి బదులుగా, ముందస్తు చెల్లింపు వల్ల కలిగే పూర్తి ప్రయోజనం రుణ కాలపరిమితిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.రూ.20 లక్షల గృహ రుణం: మీకు రూ.20 లక్షల గృహ రుణం ఉండి, మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేస్తే, 15 సంవత్సరాల రుణాన్ని సుమారు 8 సంవత్సరాల 8 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. అంటే మీరు సుమారు 6 సంవత్సరాల 4 నెలల ముందే రుణ విముక్తి పొందవచ్చు.20 సంవత్సరాల రుణానికి ఈ కాలవ్యవధి సుమారు 10 సంవత్సరాలకు తగ్గుతుంది. అంటే రుణాన్ని సుమారు 10 సంవత్సరాల ముందే తీర్చేయవచ్చు. 30 సంవత్సరాల రుణంపై సంవత్సరానికి అదనంగా రూ.1 లక్ష చెల్లించడం ద్వారా రుణాన్ని సుమారు 11 సంవత్సరాలలోనే తీర్చేయవచ్చు. అంటే ఏకంగా 19 సంవత్సరాల ముందే.

రూ.30 లక్షల రుణంపై సంవత్సరానికి రూ.1 లక్ష ముందస్తు చెల్లింపు కూడా గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగిస్తుంది. 15 సంవత్సరాల రుణాన్ని సుమారు 10 సంవత్సరాలలోనే తీర్చేయవచ్చు. దీనివల్ల దాదాపు 5 సంవత్సరాలు ఆదా అవుతాయి. 20 సంవత్సరాల రుణాన్ని సుమారు 11 సంవత్సరాల 9 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. 30 సంవత్సరాల రుణాన్ని సుమారు 13 సంవత్సరాల 10 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. దీనితో మొత్తం రుణ చెల్లింపు సమయం సుమారు 16 సంవత్సరాల 2 నెలలకు చేరుతుంది.సంవత్సరానికి రూ.1 లక్షతో ఇంత పెద్ద తేడా ఎందుకు?గృహ రుణ ఈఎంఐలలో సాధారణంగా మొదటి సంవత్సరాలలో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేసినప్పుడు, ఈ మొత్తం నేరుగా చెల్లించాల్సిన అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. ఆ తర్వాతి నెలల్లో తగ్గిన అసలు మొత్తంపై వడ్డీ వసూలు చేస్తారు. ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఫలితంగా మీరు మీ రెగ్యులర్ ఈఎంఐలను చెల్లిస్తూ ఉండటంతో రుణ కాలపరిమితి వేగంగా తగ్గిపోతుంది.అత్యధిక ప్రభావం ఎక్కడ కనిపిస్తుంది?దీర్ఘకాలిక రుణాలలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు రూ.20 లక్షల 30 సంవత్సరాల రుణంపై సంవత్సరానికి అదనంగా రూ.1 లక్ష చెల్లించడం వల్ల, ఆ రుణాన్ని సుమారు 19

## ఆసియా కప్ 2027కి 6 జట్లు ఖరారు.. లక్కీ ఛాన్స్ పట్టేసిన నేపాల్ టీం..!




వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్ 2027 (ూంఱ జబజూ 2027) టోర్నీలో పాల్గొనే మొత్తం 6 జట్ల వివరాలు అధికారికంగా ఖరారయ్యాయి. గతంలో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో 8 జట్లు బరిలో దిగగా, ఈసారి మాత్రం 6 జట్లకు మాత్రమే అవకాశం లభించింది. బంగ్లాదేశ్ (దీుఅస్త్రశ్రీుఎవంష్ట్ర) ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత క్రికెట్ జట్టు (ంముఎ ×అఎఱు)తో పాటు పాకిస్థాన్ ( శ్రీలంక (, అఫ్గానిస్థాన్ (ూటస్త్రష్ఠుఅఱర్ఖఅ) జట్లకు నేరుగా ప్రవేశం దక్కింది. ఈ జాబితాలో ఆఖరి స్థానం కోసం జరిగిన ఏసీసీ ప్రీమియర్ కప్ తుది పోరు అత్యంత ఆసక్తికరంగా సాగింది.మలేషియా లోని బాయుమాస్ ఓవల్ మైదానంలో 10 అసోసియేట్ దేశాల మధ్య ఈ టోర్నీ నిర్వహించారు. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 12 వరకు సాగిన ఈ సిరీస్‌లో నేపాల్ జట్టు ఫైనల్ చేరింది. తుది పోరులో యూఏఈ (ఖూజు) జట్టుపై 44 పరుగుల తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది.నేపాల్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ఆసిఫ్ షేక్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. కెప్టెన్ సందీప్) సారథ్యంలోని ఈ జట్టు స్థిరమైన ప్రదర్శనతో ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది.నేపాల్ క్రికెట్ చరిత్రలో ఈ టోర్నీకి అర్హత సాధించడం కేవలం రెండోసారి మాత్రమే కావడం విశేషం. సరిగ్గా 2023వ సంవత్సరంలో తొలిసారిగా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన ఈ జట్టు, అప్పట్లో భారత్ అలాగే పాకిస్థాన్ జట్లతో తలపడింది.అప్పట్లో ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయినప్పటికీ, గడిచిన మూడేళ్ల కాలంలో ఆటతీరును మెరుగుపరుచుకుంది. ఇప్పుడు మరింత అనుభవంతో బరిలోకి దిగుతున్న నేపాల్ జట్టు, అగ్రశ్రేణి జట్లకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది.

## బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:




విషయంలో చాలా మంది ఈ పొరపాటు చేస్తారు. ఈఎంఐ మొత్తం చిన్న మొత్తమే కదా, ఒక నెల ఆలస్యంగా చెల్లించినా పెద్ద సమస్యేమీ కాదని వారు అనుకుంటారు. డబ్బు కొరత, తేదీని మర్చిపోవడం వంటి కారణాల వల్ల వారు జువీ× మొత్తాన్ని ఆలస్యంగా చెల్లించవచ్చు. కానీ ఈ చిన్న పొరపాటు పెద్ద నష్టాలకు కారణం కావచ్చు. ఇక్కడ నష్టం కేవలం డబ్బును కోల్పోవడం మాత్రమే కాదు. క్రెడిట్ స్కోర్‌లో తగ్గుదల కూడా ఒక పెద్ద నష్టమే. క్రెడిట్ కార్డ్ బిల్లు లేదా లోన్ వాయిదా చెల్లించేటప్పుడు ప్రజలు తరచుగా కేవలం రూ. 500 లేదా రూ. 1,000 వంటి చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటారు.ఇంత చిన్న మొత్తం మన ఆర్థిక పరిస్థితిలో ఏ పెద్ద మార్పు తెస్తుంది? అని చాలా మంది అనుకుంటారు. కానీ మీ 'క్రెడిట్ హెల్త్' విషయానికి వస్తే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మీరు చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటే, మీరు తప్పు చేస్తున్నట్లే. ఒక చిన్న అజాగ్రత్త కూడా మీ ఆర్థిక భవిష్యత్తుపై చెడు ప్రభావాన్ని చూపి, మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గించగలదు.చెల్లించాల్సిన మొత్తం కంటే సమయమే ముఖ్యం:బకాయి ఉన్న బిల్లు మొత్తం కంటే అది ఎంతకాలంగా చెల్లించకుండా ఉంది అనేది చాలా ముఖ్యం. మీ చెల్లింపులు ఎంతకాలంగా ఆలస్యం అవుతున్నాయి అన్నదే అత్యంత ముఖ్యమైన అంశం. ఆలస్యంగా చెల్లింపులు చేయడం అలవాటుగా మారితే, అది నేరుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుంది. వాస్తవానికి, మీ తిరిగి చెల్లింపుల చరిత్రే మీ ఆర్థిక విశ్వసనీయతను నిర్ణయిస్తుంది. ఇందులో ఏవైనా లోపాలు ఉంటే, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల వద్ద మీ విశ్వసనీయత తగ్గుతుంది.భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ బ్యూరోలు ఉన్నాయి. అవి: ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సిఆర్ఐఎఫ్ హైమార్క్. ఈ కంపెనీలు వినియోగదారుల లావాదేవీలు, రుణ తిరిగి చెల్లింపుల రికార్డుల ఆధారంగా మీ క్రెడిట్ స్కోర్‌ను 300 నుండి 900 వరకు నిర్ణయిస్తాయి. చెల్లింపు సమయానికి చేయనప్పుడు ఆ సమాచారం ఈ బ్యూరోలకు నివేదిస్తాయి. దీంతో మీ స్కోర్ తగ్గడం ప్రారంభమవుతుంది.

బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:

మీరు వాయిదా చెల్లింపును మరచిపోతే నష్టాలను నివారించడానికి కొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలి. మొదటిది, మీరు బకాయి ఉన్న బిల్లును ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి. దానిని మరుసటి రోజుకు ఎప్పుడూ వాయిదా వేయకూడదు. రెండవది బిల్లు చెల్లించిన తర్వాత ఏవైనా ఆలస్య రుసుములు లేదా జరిమానాలు ఉన్నాయేమో తనిఖీ చేయాలి. ఏవైనా అదనపు రుసుములు ఉంటే, వాటిని మీరు వెంటనే చెల్లించాలి.మూడవ ముఖ్యమైన విషయం ఏమిటంటే చెల్లింపు చేసిన తర్వాత రుణదాత రికార్డులను తనిఖీ చేసి, మీ ఖాతా అప్‌డేట్ అయినట్లు నిర్ధారించుకోవడం. నాలుగవ విషయం ఏమిటంటే ఏవైనా తప్పుడు నమోదులు ఉన్నాయేమో చూడటానికి మీ క్రెడిట్ రిపోర్ట్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం. ఐదవ, అత్యంత ముఖ్యమైన విషయం

## భారత క్రికెట్‌లో సంచలనం.. వయసు మార్చి దొరికిపోయిన యంగ్ ప్లేయర్.. బీసీసీఐ వేటు




:ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో సిరీస్‌కు సిద్ధమవుతున్న భారత యువ జట్టులో తీవ్ర కలకలం రేగింది. వయసు పెంపుదలలో తీవ్ర అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో యంగ్ క్రికెటర్ రోహిత్ యాదవ్‌ను బీసీసీఐ జట్టు నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ పరిధిలో ఏజ్ గ్రూప్ క్రికెట్ ఆడుతున్న రోహిత్ యాదవ్ వయసు సమాచారంలో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నట్లు అంతర్గత విచారణలో తేలింది. అతడి అసలు వయసుకు, సమర్పించిన ధ్రువీకరణ పత్రాలకు మధ్య ఏకంగా 27 నెలల వ్యత్యాసం ఉన్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (సిఏబి) గుర్తించింది. జనన ధ్రువీకరణ పత్రంలో పుట్టిన సంవత్సరాన్ని ఏకంగా మూడుసార్లు మార్చినట్లు విచారణాధికారులు ఆధారాలు సేకరించారు. ఇటీవల జరిగిన శ్రీలంక పర్యటనలోనూ రోహిత్ యాదవ్ భారత అండర్-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించడం గమనార్హం.

ఈ అవకతవకలపై స్పందించిన బీసీసీఐ జూనియర్ సెలక్షన్ కమిటీ రోహిత్ యాదవ్‌పై కఠిన చర్యలు చేపట్టింది. రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరగబోయే వన్డే, మల్టీ-డే సిరీస్‌లకు సెలక్ట్ చేసిన జట్టు నుంచి అతడిని తప్పించింది. రోహిత్ స్థానంలో వన్డే జట్టులోకి సౌరాష్ట్రకు చెందిన ఆర్యన్ సవసానిని, మల్టీ-డే మ్యాచ్‌ల కోసం హర్యానాకు చెందిన తన్మయ్ బలోదాను భారత సెలెక్టర్లు జట్టులోకి ఎంపిక చేశారు. వయసు మోసాలపై బీసీసీఐ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తుందని మరోసారి స్పష్టం చేసింది.ఆస్ట్రేలియాతో తలపడనున్న భారత సవరించిన జట్టు

సవరించిన భారత అండర్-19 వన్డే జట్టుకు లక్ష్య రాయ్‌చందాని సారథ్యం వహించనుండగా, యశ్‌బర్ధన్ చౌహాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఈ జట్టులో ఆర్యవీర్ సెహ్వాగ్, అన్వయ్ ద్రావిడ్, వి.కె.వినీత్, కుషాగ్ర ఓఝా లాంటి ప్రతిభావంతులైన కుర్రాళ్లు ఉన్నారు. మల్టీ-డే మ్యాచ్‌ల జట్టుకు యశ్‌బర్ధన్ చౌహాన్ కెప్టెన్‌గా, లక్ష్య రాయ్‌చందాని డిప్యూటీగా వ్యవహరిస్తారు. ఈ జట్టులో సాగర్ విర్క్, అయాన్ అక్రమ్, మానవ్ కృష్ణ, ప్రణవ్ రాఘవేంద్ర చోటు దక్కించుకున్నారు.భారత్, ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 18న రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో ప్రారంభం కానుంది. రెండో వన్డే సెప్టెంబర్ 21న, మూడో వన్డే సెప్టెంబర్ 23న ఇదే మైదానంలో జరుగుతాయి. అనంతరం

## ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు




ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్ఙ (ఖఅశీష ్‌శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్ఙ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ? ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్ఙ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్ఙ లేదా ఖ్ఙ ఖజూఃఖ్వకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

## హౌస్‌మేట్స్ ఎంగిలి చేసిన గ్లాసులు కడిగిన నాగార్జున.. రోహిత్‌కు ఇచ్చిపడేశారుగా



బిగ్ బాస్ సీజన్ 10 ఆసక్తికరంగా సాగుతుంది. హౌస్ మేట్స్ మధ్య విభేదాలు తొలి రోజు నుంచే మొదలయ్యాయి. హౌస్ లో రెండు టీమ్స్ డివైడ్ చేశారు బిగ్ బాస్. అలాగే హౌస్ లో ఇప్పటికే ముగ్గురు హౌస్ మేట్స్ గా కన్ఫర్మ్ అయ్యారు. రోహిత్, వంశీ, రామ్ ప్రసాద్. ఇక శనివారం , ఆదివారం హోస్ట్ నాగార్జున వచ్చి హౌస్ మేట్స్ కు క్లాస్ తీసుకుంటారన్న విషయం తెలిసిందే. మొదటి శనివారం అంటే నేడు నాగ్ బిగ్ బాస్ స్టేజ్ మీదకు వచ్చారు. ఇందుకు సంబందించిన పప్రోమోను విడుదల చేశారు. అయితే ఈ ప్రోమోలో నాగ్ రోహిత్ కు గట్టిగానే ఇచ్చిపడేశారు. ముందుగా హౌస్ లో హౌస్ మేట్స్ అయినా ముగ్గురిని గార్డెన్ ఏరియాకు పిలిచారు. ముగ్గురికి కంగ్రాట్స్ చెప్పి ముగ్గురికి మిల్క్ షేక్స్ ఇచ్చారు. ఫాస్ట్ గా తాగేసేయమని చెప్పారు నాగ్. ముగ్గురు ఆ మిల్క్ షేక్స్ తాగిన తర్వాత ఆ గ్లాసులను స్టేజ్ పైకి తీసుకొచ్చారు.ఆ గ్లాసులను స్వయంగా నాగార్జున కడిగారు. స్టేజ్ పై నాగ్ హౌస్ మేట్స్ తాగిన ఎంగిలి గ్లాసులు కడటంతో అక్కడ ఉన్నవారు షాక్ అయ్యారు. నాగ్ చేసిన పనికి కంటెస్టెంట్స్ చప్పట్లు కొట్టారు. ఏ పని తక్కువ కాదు.. ఏ పని చిన్నది కాదు. ఎంగిలి గ్లాసులు , ప్లేట్స్ కడిగాను అని చెప్పడం కరెక్ట్ కాదు అని రోహిత్ కు క్లాస్ తీసుకున్నారు నాగార్జున. అలాంటి ఉద్దేశం ఉంటే హౌస్ లో ఉండొద్దు అని అన్నారు నాగార్జున. మీ ఎంగిలి ప్లేట్స్ నేను కడగాలి అనే ఆలోచనలు కరెక్ట్ కాదు అన్నారు నాగ్.అలాగే ఝాన్సీని లేపి నువ్వు ఏం విన్నావ్ అని అడగ్గా.. మీరు ఎంగిలి చేసినవి నేను ఎందుకు కడగాలి అని అన్నాడు అని చెప్పింది. ఆతర్వాత శాలినిని స్టోర్ రూమ్ కు పంపించి ఎంగిలి కాప్స్ తెప్పించారు నాగ్.. అయితే ఎంగిలి అంటే నేను ఏమన్నన్నంటే అంటూ రోహిత్ ఎదో చెప్పబోతుంటే.. వర్డ్స్ గురించి కాదు.. అయినా నీ డ్యూటీ ఏంటి రోహిత్ .? అని నాగ్ ప్రశ్నించారు. ఈ సీజన్ లో రియాక్షన్ తో పాటు వెంటనే శిక్ష కూడా ఉంటుందని అన్నారు నాగ్. ఆతర్వాత త్రిగుణ్ ను లేపి పిల్ల బచ్చా, డొల్ల రాజా, స్టెరాయిడ్ డొల్ల అని నాగ్ అనగానే. తప్పు నాదే క్షమాపణ అడుగుతా సార్ అని త్రిగుణ్ అన్నాడు . గార్డెన్ ఏరియాలో ఓ టైర్ పెట్టి దాన్ని పైకి ఎత్తి పట్టుకొని నేను చెప్పే వరకు తిరుగుతూ ఉండు అని చెప్పారు నాగ్ ఈ ప్రోమో చూస్తుంటే ఈ రోజు హౌస్ లో ఉన్న వారికి నాగ్ గట్టిగానే ఇచ్చిపడేశారని అర్థమవుతుంది.

## నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేస్తారనుకోలేదు.. ఇరగదీశాడు : రామ్ లక్ష్మణ్ మాస్టర్స్



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నాని గారి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ గారు చాలా కొత్తగా డిజైన్ చేశారు. రెండు జడలు వేసుకున్న హీరోను ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడలేదు. మాకు కూడా అది చాలా కొత్తగా అనిపించింది. నాని గారు ప్రేక్షకులకు కొత్తదనం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. నాని గారు ఈ స్థాయిలో యాక్షన్ చేయడం ఇదే మొదటిసారి. ఇందులో యాక్షన్ సీన్స్ చాలా హెవీగా ఉంటాయి. 'దసరా' కంటే మూడు రెట్లు ఎక్కువ యాక్షన్ ఉంటుంది.

జడలతో యాక్షన్ సీక్వెన్స్ చేయడం మామూలు విషయం కాదు. యాక్షన్ చేస్తున్నప్పుడు ఆ జడలు రూప్‌లకు, ముఖానికి తగులుతుంటాయి. అలాంటి యాక్షన్ సీక్వెన్స్ చేయడం మాకు కూడా కొత్త అనుభవమే. మా అసిస్టెంట్‌కు కూడా అలాంటి జడలు వేయించి అందులో ఉండే కష్టం తెలుసుకుని మరీ యాక్షన్‌ను కంపోజ్ చేశాం. నాని గారి కెరీర్‌లోనే ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు. ప్రతి విషయంలో తన 100 శాతం కష్టపడ్డాడు. ఎన్ని టేక్స్ అయినా చేయాలని మనసులో ఫిక్స్ అయ్యాడు. నిజంగా నాని ఇంత కష్టపడతాడని మేం ఊహించుకోలేదు. అంత గొప్పగా ఈ సినిమా కోసం కష్టపడ్డాడు అన్నారు.నాని బేర్ బాడీతో చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. అవి స్క్రీన్‌పై చేయడం అంత ఈజీ కాదు. బాడీ బిల్డింగ్ చేయాలి. డైటింగ్‌లో ఉండాలి. ఇందులోనూ దర్శకుడు శ్రీకాంత్ తనకు అనుకున్నది వచ్చేంతవరకు రాజీపడరు. శ్రీకాంత్ తీసుకున్న విజన్‌కు నాని 100 శాతం న్యాయం చేశారు. అందులో మేం భాగమవడం అదృష్టంగా భావిస్తున్నాం. మా యాక్షన్ బ్లాక్స్ పూర్తి చేయడానికి దాదాపు పది రోజులు పట్టింది. ఇందులో కొత్త మనుషులు, కొత్త బాడీ లాంగ్వేజ్.. అంతా కొత్తగానే ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఎంచుకున్న కథ సహజంగానే యాక్షన్‌ను

## దర్శకుడిగా మారిన రామ్.. హీరోయిన్‌గా పాప్యులర్ నటి!



రామ్ పోతినేని హీరోయిన్‌గా సంయుక్త
తొలిసారి దర్శకత్వం కూడా వహిస్తున్న హీరో రామ్
సంయుక్త పుట్టినరోజున చిత్రబృందం అధికారిక ప్రకటన
సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న సినిమా
రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో నిర్మాణం

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'చ=ఘ్రూఘ్రా23'. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.నియో-నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో సైకలాజికల్ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు కనిపించని సరికొత్త అవతార్‌లో రామ్ ఈ సినిమాలో అలెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమెరించనున్నారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి.




## ఆదర్శ కుటుంబం టీజర్ వచ్చేసింది.

వెంకీ మరోసారి అదరగొట్టనున్నారుగావిక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఇటీవలే వరుస సినిమాలతో వెంకీ దూసుకుపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఆయన.. ఆతర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో గెస్ట్ రోల్ చేసి మెప్పించారు. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఇప్పుడు ఆదర్శ కుటుంబం ఘాఖ 47 చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్..ఒకొక్క గ్లింప్స్ ను విడుదల చేస్తూ సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేశారు మేకర్స్. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ ను విడుదల చేశారు. ఈ టీజర్ ఆసక్తికరంగా కట్ చేశారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకీ తన కామెడీతో మరోసారి ఆకట్టుకోనున్నారని టీజర్ చూస్తే అర్థమవుతుంది. అలాగే ఈ టీజర్ లో వెంకీ కుటుంబం కోసం కష్టపడటం, భార్య అప్పులు చేయడం, ఆతర్వాత వెంకీకి లాటరీ తగలడం, కట్ చేస్తే లైఫ్ చేంజ్ అయిపోవడం చూపించారు. అంతలోనే తన ఫ్యామిలీకి ప్రమాదం రావడంతో హీరో యాక్షన్ మోడ్ లోకి దిగడం చూపించారు. టీజర్ చూస్తుంటే కథ సింపుల్ గా సాగిపోతుందని కానీ సినిమాలో ఉండే ఫన్ ఆకట్టుకుంటుందని టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమాపై మొదటి నుంచి మంచి క్యూరియాసిటి నెలకొంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఆదర్శకుటుంబం సినిమా టీజర్ పై మీరూ ఓ లుక్కేయండి.

## లైంగికంగా వేధించాడని యువతి ఫిర్యాదు.. డాన్స్ మాస్టర్ రాజు అరెస్ట్!



ప్రముఖ డ్యాన్స్ మాస్టర్, డి-10 డ్యాన్స్ షో విజేత రాజు లైంగిక వేధింపుల కేసులో అరెస్టు అయ్యాడు. ఓ యువతి చేసిన ఫిర్యాదు ఆధారంగా మియాపూర్ పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అవకాశాలు ఇప్పిస్తానంటూ తనను లైంగికంగా వేధించాడని, ఆ తర్వాత మోసం చేశాడని ఆ యువతి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణల తీవ్రత దృష్ట్యా డ్యాన్స్ మాస్టర్ రాజును అరెస్టు చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన టాలీవుడ్, డ్యాన్స్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ డ్యాన్స్ మాస్టర్‌పై ఇలాంటి ఆరోపణలు రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పోలీసులు ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## నా సినిమాలను నేను చూడలేను



ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సింద్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగాసెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సింద్రో ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com